



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 4, సెప్టెంబర్, 2025





## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం

# దేశానికి ఆదర్శం



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలోని బెండలపాడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ముందుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బచ్చల నరసమ్మ, రమణల గృహాలను ప్రారంభించి వారితో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం సభలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి స్వంత గృహం కల్పించేందుకు ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తోందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 2 లక్షల 5 వేల 297 ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతోందని వివరించారు. 2వ పేజీలో...

- నూతన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- ఖమ్మం జిల్లా చైతన్య కి మారుపేరు
- ఇందిరమ్మ రాజ్యంలో అన్ని హామీలను నెరవేరుస్తున్నాం
- పేదరికాన్ని పారదోలడమే మా ప్రభుత్వ లక్ష్యం
- విద్య మాత్రమే మన జీవితాలను బాగు చేస్తుంది
- ప్రతి నియోజకవర్గానికి ఒక ఐటీసీ ఏర్పాటు చేసే బాధ్యత నాది



## సీఎం సభకు భారీగా తరలిన కాంగ్రెస్ సైనికులు

- జండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే దంపతులు
- కాంగ్రెస్ కార్యకర్తలతో కిక్కిరిసిన జంట గ్రామాలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : పెనుబల్లి వీఎం బంజర్ జంట గ్రామాలలో రోడ్లు మూడు రంగుల జెండా మయమై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కిటకిటలాడింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి నాయకత్వంలో వేలాదిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒక్కటై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో జరుగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు ఉత్సాహంగా తరిలారు. పెనుబల్లి మండల కేంద్రం నుండి వేలాదిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సీఎం సభకు తరలి వెళ్లారు. చంద్రుగొండ మండలం బెండల పాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై దామరచర్లలో జరిగే బహిరంగ సభ నిర్వహించనున్నారు. 2లో



## ఫారెస్ట్ బీట్ అధికారినిపై

# గొత్తి కొయ మహిళ దాడి

- ఆలస్యంగా వెలుగుచుసిన ఎఫ్బిఓ పై దాడి ఘటన
- రిజర్వ్ ఫారెస్ట్ హద్దు దాటి సాగు చేస్తున్న గొత్తి కోయలు
- స్థానిక వ్యక్తులు గొత్తి కొయలను ప్రోత్సహిస్తున్నారని పోలీసులు ఫిర్యాదు
- సాగు చేస్తున్న మొక్కలను తొలగించే క్రమంలో దాడి
- తరచూ దాడులకు,బెదిరింపులకు గురవుతున్న బీట్ అధికారులు
- సహచర ఉద్యోగులకు ఎదురయ్యే సమస్యలు పట్టించుకోని ఎఫ్ఆర్ఓ
- ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయంతో విధులకు ఎఫ్బి ఓలు

4లో




## భారీ వర్షాలకు కూలిన ఇంటి మట్టి గోడ

### ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వేడుకోలు

బోనకల్, సెప్టెంబర్ 03 సూర్య(మేజర్ న్యూస్): గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు బోనకల్ ఎస్సీ కాలనిలోని అంతోటి మాణిక్యమ్మ పూరిల్లు మట్టి గోడ నేలమట్టమయింది. వర్షపు నీళ్లు ఇంటిలోకి రావడంతో మట్టి గోడలు నానాయి. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కోసం ఎదురు చూసినా, తమకు ఇల్లు రాలేదని మాణిక్యమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఇబ్బందులతో పూరి గుడిసెలో జీవనం సాగిస్తున్న తమ ఇంటి గోడ కూలిపోవడం వలన నివాసం ఉండే పరిస్థితి లేకండా పోయిందని, తృటిలో ప్రమాదం తప్పిందని వాపోయింది. అధికారులు స్పందించి తమకు ఇల్లు మంజూరు చేయాలని ఆమె వేడుకుంది.






## ఒక్క కట్ట కోసం తెల్లవారు జాము నుంచే

# పడిగాపులు...

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ : ప్రభుత్వం యూరియా సరఫరా పట్ల రైతులు మండిపడుతున్నారు.. ఒక్క కట్ట కోసం తెల్లవారు జాము నుంచే కేంద్రాల వద్ద పడిగాపులు కాశారు...సాయంత్రం వరకు ఒక్క యూరియా కట్ట దొరకక రైతులు భగ్గుమన్నారు.మండలం లోని 10 ప్రాధమిక వ్యవసాయ సహకార పర పతి సంఘాలతో పాటు యూరియా పంపిణీ కోసం మరో ఐదు కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా ప్రతీ కేంద్రం కు 110 యూరియా కట్టలను సరఫరా చేసింది. కాగా ప్రతీ కేంద్రంకు వందలాది మంది రైతులు క్యూ కట్టారు. 2వ పేజీలో...

- 15 కేంద్రాలకు... 110 చొప్పున... 1650 కట్టలు సరఫరా
- వందల సంఖ్యలో క్యూ కట్టిన రైతులు.. అందని వైనం
- ఆర్డీవోతో పాటు పలువురు పర్యవేక్షణ

సూర్య
www.suryaa.com
గురువారం 4, సెప్టెంబర్, 2025

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం దేశానికి ఆదర్శం








మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే 1 లక్ష 5 వేల లబ్ధిదారుల ఖాతాలలో నేరుగా ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయాన్ని జమ చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులకు మొత్తం రూ. 5 లక్షలు నాలుగు విడతల్లో మంజూరు చేయనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.గతంలో వైఎస్ఆర్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గృహాలు మంజూరైన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ తర్వాత పది సంవత్సరాల పాటు ఆగిపోయిన ఈ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ పునరుద్ధరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కల్పించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల కోసం సన్నబియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతోందని ముఖ్యమంత్రి తెలిపారు.నూతన గృహప్రవేశాల సందర్భంగా గ్రామంలో అడుగుపెట్టగానే చిరు జల్లులు కురవడం దేవుని ఆశీర్వాదాలుగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. బెండలపాడు గ్రామానికి మొత్తం 312 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి. గౌతమ్ ఐఏఎస్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాహుల్, ట్రైనింగ్ కలెక్టర్ సౌరభ్ శర్మ తదితర అధికారులు పాల్గొన్నారు.అనంతరం ముఖ్యమంత్రి లబ్ధిదారులతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఖమ్మం జిల్లా చైతన్యానికి మారుపేరని, ఇది ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సమావేశం కాదని, పేదల గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసుకున్న సభ అని పేర్కొన్నారు.ఆనాడు పేదవాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ఇందిరాగాంధీ రోటీ, కప్డా ఔర్ మకాన్ నినాదం తీసుకున్నారని, వైఎస్ హయాంలో పేదోడి సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని గుర్తు చేసారు.పదేళ్లలో 25 లక్షల ఇండ్లు ఇచ్చిన ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిదని, హనుమాండ్ల గుడి లేని గూడెం, గ్రామం ఉందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవన్నారు. ఎన్నికల సమయంలో ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆ హామీని నెరవేరుస్తున్నామని, పేదోడి సొంతింటి కల నెరవేర్చాలని గృహ నిర్మాణ శాఖ బాధ్యత పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఇచ్చామని, సరిగ్గా పని చేసే మంత్రి ఉండాలని ఆయనకు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలు అప్పగించామని తెలిపారు.తన అంచనా తప్పలేదని పొంగులేటి శాఖలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. ధరణిని బొందపెట్టి భూభారతిని తెచ్చినా.. పేదోడి సొంతింటి కలను నిజం చేసినా సమర్థవంతంగా చేశారని, పేదోడి సొంతింటి కలను నిజం చేయడంకంటే సంతోషం తమ ప్రభుత్వానికి ఇంకేం ఉంటుందన్నారు. పేదరికాన్ని పారద్రోలడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షంమని స్పష్టం చేసారు. రేషన్ కార్డులు ఇచ్చామని, రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. లక్ష కోట్లు దోచుకున్నాయన కుటుంబ సభ్యులు ఒకరికొకరు కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారని, బావ, బామ్మర్ది, అన్న చెల్లి ఇంటిల్లిపాది ఎవరికి వారు కత్తులు బల్లాలు తీసుకుని వీపులో పొడుచుకుంటున్నారని ఎద్దేవా చేసారు.బీఆర్ఎస్ అనే కాలకూట విషం ఉన్న కాలనాగును ప్రజలు 2023 డిసెంబర్ 3న బండరాయితో మోది బొంద పెట్టారన్నారు.విద్య మాత్రమే మన జీవితాలను బాగుచేస్తుందని, రూ 20 వేల కోట్లు పాఠశాలల నిర్మాణానికి ఖర్చు చేస్తున్నామని తెలిపారు. 100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని, ప్రతీ నియోజకవర్గంలో ఒక ఏటీసీ ఏర్పాటు చేసే బాధ్యత తమదేనన్నారు. చదువుకోండి.. చదువుకు ఏం కావాలో తనను అడగండని, ఎవరో సాయం చేయాలని ఎదురుచూసే స్థాయి నుంచి ఒకరికి సహాయం చేసే స్థాయికి ఎదగాలని, ఆ స్థాయికి ఎదగాలంటే చదువుకోవాలని సూచించారు. కీలక శాఖలన్నీ ఖమ్మం జిల్లాలోనే ఉన్నాయని, ఖమ్మం జిల్లా ప్రాధాన్యత ఎప్పుడూ తగ్గదని, పదేళ్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఉంటుందని, పేదోడి సొంతింటి కలను నిజం చేస్తుందన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ గత పాలకులు పేద ప్రజలను డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసాలకు గురి చేశారని విమర్శించారు. గతంలో వైఎస్సార్ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించారని తెలిపారు. ప్రస్తుతం అదే తరహాలో మన రేవంతన్న గూడు లేని పేదలకు ఇండ్లు నిర్మించి ఇస్తున్నారని ఆయన తెలిపారు. రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల ఆత్మ గౌరవాన్ని కాపాడే దిశగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తుందన్నారు. మొదటి ఏడాది ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గిరిజన నియోజకవర్గాలలో అదనపు ఇండ్లు మంజూరు చేయాలని అశ్వరావుపేటకు 1000 ఇందిరమ్మ ఇండ్లను అధికంగా అందించామని, ఐటీడీఏ పరిధిలో 25 వేల ఇండ్లు, చెంచుల ఉప కులాల వారికి 13 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. రూ 22 వేల 500 కోట్ల మొదటి విడతలో ఖర్చు చేస్తూ పేదలకు ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మొదటి సంవత్సరం రూ 24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం బేషజాలకు పోకుండా గత పాలకులు దత్తత తీసుకున్న వాసాలమర్రి, చింతమడక గ్రామాలకు కూడా అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తుందన్నారు. ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, 55 లక్షల మంది పేద కుటుంబాలకు జీరో కరెంట్ బిల్లు వస్తుందని, 4 వేల కోట్ల సంవత్సరానికి ఖర్చు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 14 వేల కోట్లతో సన్న బియ్యం, 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకం అమలు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వ హయంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు అశ్వారావు పేట ఎమ్మెల్యే ఆది నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాయని అన్నారు. చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేశామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అశ్వరావు పేట నియోజకవర్గం పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో ముందు ఉందన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అనేక పోరాటాలు చేసిన ముఖ్యమంత్రి పరిపాలన వచ్చిన తర్వాత సంయమనం కొల్పోకుండా ప్రజాస్వామ్య బద్దంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంపై దృష్టి పెట్టి సాగునీటి సరఫరా పెంచాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. గిరిజనులు, ఆదివాసీలు, నిరుపేదలు సాగు చేసుకుంటున్న అడవి భూములకు పట్టాలు అందించాలని అన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రానికి బస్టాండ్ మంజూరు చేయాలని, భద్రాద్రి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో మెహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వేంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగామయి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హౌసింగ్ ఎండి. విపీ గౌతం, అదనపు కలెక్టర్ లు, మృణాల్ శ్రేష్ట, స్వయం సహాయక సంఘ సభ్యులు, ప్రజలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభకు భారీగా తరలిన కాంగ్రెస్ సైనికులు



మొదటి పేజీ తరువాయి

సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం నుండి వందలాది బస్సులు, కారులు, వేల సంఖ్యలో బైకులలో కాంగ్రెస్ సభను విజయవంతం చేసేందుకు పెనుబల్లి మండల కేంద్రం వద్దకు చేరుకొని అక్కడ నుండి సభా ప్రాంగణానికి బయలుదేరారు. ఎమ్మెల్యే రాగమయి, దయానందులు కార్యకర్తలతో కలిసి పెనుబల్లి మండల కేంద్రంలో పాదయాత్ర చేస్తూ బైక్ పై వెళుతూ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. పెనుబల్లి గ్రామ శివారులో ఎమ్మెల్యే దంపతులు చేరుకొని జెండాను ఊపి ప్రారంభించడంతో సీఎం రేవంత్ రెడ్డి సభకు కార్యకర్తలు బయలుదేరారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనతో చుంద్రుగొండ, కొత్తగూడెం, భద్రాచలం వైపు లారీలను, బస్సులను ప్రత్యామ్నాయ మార్గాలలో విఎం బంజర పోలీసులు మళ్లించి ట్రాఫిక్ నియంత్రించారు. సీఐ ముత్తిలింగం పర్యవేక్షణలో ఎస్ ఐ కే వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వీయం బంజర, పెనుబల్లి రహదారులలో భద్రత ప్రమాణాలను పర్యవేక్షించారు. రవాణాకు అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలతో పాటు భద్రతను కట్టుదిట్టం చేశారు.





# ఒక్క కట్ట కోసం తెల్లవారు జాము నుంచే పడిగాపులు...

మొదటి పేజీ తరువాయి



నేలకొండపల్లి,నాచేపల్లి, రాజారాంపేట తదితర కేంద్రాల వద్ద ఎండలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాశారు. రైతులు అధికారులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా రైతులకు కనీసం మూడు కట్టలు అందించాలని మోటాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ రావిళ్ళ కృష్ణారావు బెల్లం శ్రీనివాసరావులు ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆర్డిఓ అధికారులకు పలు సూచనలు చేశారు. పంపిణీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వి వెంకటేశ్వర్లు,ఎంపీడీవో ఎం యర్రయ్య,మండల వ్యవసాయ అధికారి ఎం రాధా తదితరులు పాల్గొన్నారు.

## జడ్జిని సన్మానించిన వినాయక మండప నిర్వాహకులు

**ఇల్లందు ఆర్‌సి,సూర్య(మేజర్‌న్యూస్)**– ఇల్లందు కోర్ట్ ఏరియాలోని శ్రీలక్ష్మీ గణపతి ఉత్సవకమిటీ వారు ఏర్పాటు చేసిన గణపతిని జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో జడ్జి కి పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. బుధవారం కమిటీ వారు నిర్వహించిన మహా ప్రసాదం కార్యక్రమాన్ని జడ్జి చేతుల మీదుగా ప్రారంభించి స్వామివారి ప్రసాదాన్ని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు,కాంపల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు, 24 వ వార్డు మాజీ కౌన్సిలర్ వాంకుడోత్ తార, శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ వి. లాలూ, సిహెచ్ రమేష్, టీ.శ్రీను, బిపిన్, చంద్ర శేఖర్, కమిటి సభ్యులు పాల్గొన్నారు.





## ఇల్లందులో నేడు తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు

**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)**– సిఐటియు అనుబంధ సంఘంగా ఉన్న తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలు నేడు స్థానిక ఐతా ఫంక్షన్ హాల్లో ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ మహాసభలకు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.జయలక్ష్మి సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కే. బ్రహ్మచారి, ఏజే రమేష్ పాల్గొంటారని మీడియా ఇంచార్జ్ మహాసభల ఆహ్వాన సంఘం తెలిపింది.

## యూరియా కోసం రైతులు రోడ్డెక్కి రాస్తారోకో



**ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్)** – ఆళ్లపల్లి మండల పరిధిలోని చలగట్టు పాతూరు సొసైటీ వద్ద బుధవారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో రైతులు యూరియా కొరతతో రోడ్డెక్కి రాస్తారోకో చేపట్టారు. రైతులకు సరిపడా యూరియాను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. రోజుల తరబడి వ్యవసాయ పనులను మానుకుని సొసైటీ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నా యూరియా దొరకని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– మండలపరిధిలోని బాబు క్యాంపు ఏరియాలోని షీ టీం పోలీస్ స్టేషన్ పక్కన బొమ్మిడి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ వినాయక విగ్రహ మండపంలో హోమ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా గణేష్ మండప కమిటీ సభ్యు బొమ్మిడి శ్రీకాంత్ యాదవ్, బొమ్మిడి రమాకాంత్ యాదవ్, పెయింటర్ రాజేష్, తలగు అశోక్, బాదావత్ శ్రీకాంత్, కాంట్రాక్టర్ కోటి, బంధుగుల శ్రీధర్, అచ్చ నరేందర్, కరాటే శీను, సాయి, లడ్డు, వివేక్, బబ్లు, పవన్, దీపక్, సాయి, వంశీ, సాయి, విగ్నేష్, కిషోర్, బాల, విజయ్, నాగరాజు, పొట్టి నాగరాజు, విజయ్, శివ, నాగ దుర్గా వెంకట్, నరేందర్, భక్తులు పాల్గొన్నారు.





## బీజేపీ నేతల ముందస్తు అక్రమ అరెస్టులను ఖండించిన కుంజా ధర్మా



**భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)** – బిజెపి నేతలకు భయపడి సీఎం రేవంత్ రెడ్డి పోలీసులతో ముందస్తుగానే అరెస్టు చేయించారని బిజెపి రాష్ట్ర కౌన్సిలింగ్ సభ్యులు కుంజా ధర్మ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో పోలీసులను బిజెపి నేతల ఇండ్లకు మూడు గంటలకు పంపించి బిజెపి నాయకులను పోలీసులతో అరెస్టు చేయించడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే అని పోలీసులు చేసిన ముందస్తు అక్రమఅరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. భద్రాద్రి జిల్లా చంద్రుగొండ మండల పరిధిలో ఉన్న బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు రానున్న క్రమంలో పోలీసులచెప్పి ముందస్తుగా అక్రమ అరెస్టుల పర్వాన్ని కొనసాగించాడని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ 120 హామీలు ఆరు గ్యారెంటీలతో అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి సర్కార్ కు బిజెపి అంటే భయం పట్టుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తుక్కుగూడ సభలో కాంగ్రెస్ పెద్దలను సాక్ష్యంగా పెట్టి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రైతుల రుణమాఫీ, మహిళల భృతి, విద్యార్థినులకు స్కూటీలు, పెన్షన్ల పెంపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతు ఆత్మహత్యలు పెరుగుతున్నా, మహిళల కళ్లల్లో నిరాశ నిండినా, వృద్ధుల పెన్షన్లు ఆలస్యం అవుతున్నా ఈ ప్రభుత్వానికి కనీస మానవత్వం లేదని ఆయన ప్రభుత్వం పై విరసపడ్డారు. సొంత ఇండ్లు లేని పేదవాడి సొంత ఇంటి కల సహకారమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశం పెట్టామని చెప్తున్నా కాంగ్రెస్ పెద్దలు ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదవాడికి ఎన్ని ఇచ్చారో ప్రజలకు లెక్క చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే అనుసంధానంగా వ్యవహరిస్తున్న పలువురు వ్యక్తులు కమీషన్ అవినీతి దందా కు పాల్పడుతు బీదల కలల మీద కత్తి పెట్టి డబ్బులు వసూళ్ల పర్వం లేపేరని ఆయన ఆరోపించారు. పేద వాడిని కష్టాన్ని గుర్తించకుండా ఇలాంటి దుర్నీతుల కు పాల్పడుతూ ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం అని కళ్ళబొల్లి కబుర్లు చెప్పుకుంటూ, ప్రశ్నిస్తున్న మా పార్టీ నాయకులను నిరంకుశత్వ ధోరణితో ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తున్నారని ద్విజమెత్తారు. కాంగ్రెస్ పాలన గుర్తించిన ప్రజలు కాంగ్రెస్ పై తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారని,త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కేరాఫ్ అడ్రస్ కూడా ఉండదని ఆయన జోష్యం చెప్పారు.

## అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న



### ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్

### నెం2 బస్తీలో అన్నదాన కార్యక్రమం

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)** - ఇల్లందు పట్టణంలోని 4,5,7 వార్డులకు కేంద్రమైన రెండవ నంబర్ బస్తీలోని వినాయకుని మండపం వద్ద బుధవారం మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్, ఐఎన్టీయూసీ కేంద్రకమిటీ కార్యదర్శి ఖాజా గౌస్ మొయినుద్దీన్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ మేరకు స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం రెండవ నంబర్ బస్తీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఖాజా గౌస్ మొయినుద్దీన్ చేతుల మీదుగా ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నంబరు 2బస్తీలో వినాయకుని నవ రాత్రులు ప్రతియేటా అత్యంత ఘనంగా నిర్వహిస్తు వస్తున్నారని ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని ఇందులో భాగంగా ఎన్నో వందలమంది భక్తులకు అన్నాప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, అన్నిదానాలలో కల్లా అన్నదానం మిన్న అని తెలియజేశారు. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు నంబర్ 2బస్తీ ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు శాలువాతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీసభ్యులు సత్యనారాయణ, లక్ష్మణ్, వాసుదేవరావు, రఘుకుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,లాలయ్య, శ్రీను, ప్రకాష్, విజయ్, శ్రీనివాసరావు, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో సమాజ భాగస్వామ్యం అవసరం

### కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణచందర్రావు

### ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావు పిలుపు



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)**– మండలపరిధిలోనిశ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు షూ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి, సీనియర్ లయన్ కోనేరు పూర్ణచందర్రావు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావులు హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ప్రభుత్వం వారికి పాఠ్య, నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం అందిస్తున్నారని తెలిపారు. సమాజంలోని స్వచ్ఛంద సంస్థల ముందుకు వచ్చి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. అందులో భాగంగానే విద్యార్థిని, విద్యార్థులకు షూ అందించడం జరిగిందని,రానున్న రోజుల్లో టై బెల్ట్‌లు అందిస్తామని తెలిపారు. లగడపాటి రమేష్ చంద్ పాఠశాలను దత్తత తీసుకొని పాఠశాల అభివృద్ధిలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఉపాధ్యాయ బృందం తమ బాధ్యతలు నిర్వర్తిస్తూ విద్యార్థులకు చిన్ననాటి నుండే క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం లగడపాటి రమేష్ చంద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ద్వారా అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రానున్న రోజుల్లో పాఠశాల అభివృద్ధిలో అనేకమంది దాతలు సహకారంతో ముందుకు వెళ్తానని తెలిపారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ హెడ్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వరరావు విద్యార్థులకు షూ పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని, రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సభ్యులు షేక్ దస్తగిరి, మొరిశెట్టి మోహన్ రావు, వర్ధన్ రావు, ఎం.వి చౌదరి, పల్లపోతూ శ్రీనివాస్, కూర శ్రీధర్, కోనేరు నాగేశ్వరరావు, శ్రీశైలం జయకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరుపతమ్మ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# ఫారెస్ట్ బీట్ అధికారినిపై గొత్తి కోయ మహిళ దాడి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -** జూలూరుపాడు ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని పాపకొల్లు సెక్షన్ బీట్ బి లో ఎఫ్బి ఓ గా విధులు నిర్వహిస్తున్న మహిళ అధికారిణి పై గొత్తికొయలు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.ఎలకల ఒడ్డు గ్రామ ప్రాంతం పాపకొల్లు ఫారెస్ట్ బీట్ బి పరిధిలోని కంపార్ట్మెంట్ 31 రాసగాని గుట్ట సమీపం రిజర్వ్ ఫారెస్ట్ భూమిలో కొందరు గొత్తి కోయలు అక్రమంగా ప్రవేశించి అడవిలో చెట్లను నరికి పత్తి పంటను సాగు చేసారని బీట్ ఎఫ్బిఓ విజయలక్ష్మి తెలిపారు.ఆ ప్రాంతంలో ఎఫ్ సి సి ప్లాంట్ మంజూరయిందని,ప్లాంటేషన్ లో త్వరితగతిన మొక్కలు నాటాలని జిల్లా అటవీ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాలు,సూచనలతో వెదురు మొక్కలు నాటేందుకు గత నెల 29న పొడుసాగు ప్రదేశానికి వెళ్లినట్లు తెలిపారు. సాగుచేసిన పత్తిని తొలగించి ప్రభుత్వ ఆదేశాల మేరకు మొక్కలు నాటుదామని ప్రయత్నించిన విజయలక్ష్మి కి గొత్తి కోయ మహిళ మడివి హిడిమ కు మధ్యన వాగ్వివాదం ఘర్షణగా మారి పెనుగులాటకు దారితీసింది.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ఫారెస్ట్ భూముల్లో చెట్లు నరకడం చట్టరీత్యా నేరమని, పోడు వ్యవసాయం చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పత్తి సాగు చేస్తున్న స్థానంలో మొక్కలు నాటుతామని పోడు సాగుదారులకు తెలిపారు.వారితో మాట్లాడుతున్న సమయంలో దాడి జరిగిందని తెలిపారు.ఘటన జరిగిన అనంతరం మండల కేంద్రానికి చేరుకున్న ఎఫ్బి ఓ విజయలక్ష్మి ఫారెస్ట్ రేంజ్ అధికారికి ఘర్షణ విషయం తీసుకువెళ్లారు.ఫారెస్ట్ అధికారుల విధులను అడ్డుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని విజయలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు

అటవీ సంపదను కాపాడేందుకు నిత్యం ఫారెస్ట్ లో సంచరిస్తున్న ఎఫ్బి ఓలకు నిత్యం విధుల నిర్వహణ కష్టతరంగా మారింది. ఇటీవల పోడు సాగుదారులకు,అటవీ జంతువుల వేటగాళ్ల నుంచి బీట్ ఆఫీసర్లకు బెదిరింపులు నిత్య కృత్యంగా మారాయి.క్షేత్రస్థాయికి వేళ్లి ప్లాంటేషన్ లు,అడవుల సంరక్షణ చేయాలంటే ఫారెస్ట్ అధికారులు ఆత్మస్థైర్యం కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. పోడుదారుల నుంచి ఎదురవుతున్న దాడులు గురించి ఉన్నత అధికారులకు తెలిసినా కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నించడంలో విఫలమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దింతో అటవీని ఆక్రమించుకునే వ్యక్తులు నిర్భయంగా వ్యవహరిస్తున్నారు.

### ఇటీవల జరిగిన పలు సంఘటనలు

పాపకొల్లు బీట్ బీ పరిధిలోని విలువైన అటవీ సంపద నార వేప భారీ వృక్షాలను కొందరు కలప అక్రమ రవాణా దారులు నరికి తరలించేందుకు ప్రయత్నించారు. ఆ బీట్ లో విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మి కి సమాచారం తెలిసి నారా వేపను స్వాధీనం చేసుకుని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించారు.ఆ బీట్ పరిధిలోనే మరో ఘటన జరిగింది. కొందరు అక్రమ కలప రవాణా వ్యక్తులు ధ్వజస్తంభం పేరుతో భారీ వృక్షాలను ముక్కలుగా నరికి ట్రాక్టర్ల ద్వారా తరలించేందుకు ప్రయత్నించారు.అక్రమాలను అడ్డుకునేందుకు వెళ్లిన ఫారెస్ట్ సిబ్బందిపై దాడికి యత్నించారు.రాజారావుపేట బీట్ పరిధిలో కొందరు వ్యక్తులు అటవీజంతులను వేటాడి కాల్చుతున్నారనే సమాచారంతో అడవిలోకి వెళ్లిన ఫారెస్ట్ ఎఫ్బి ఓ ను కత్తితో బెదిరించడం జరిగింది.మరో ఘటన వినోబా నగర్ ఫారెస్ట్ ప్లాంటేషన్ లోకి అక్రమంగా ప్రవేశించిన కొందరు ప్లాంటేషన్ లోని మొక్కలను తొలగించి చదును చేసే ప్రయత్నం చేశారు.అడ్డుకునేందుకు వెళ్లిన ఎఫ్బి ఓ తో దురుసుగా ప్రవర్తించి అసభ్య పదజాలంతో దూషించారు.

### కిందిస్థాయి ఉద్యోగుల సమస్యలు పట్టించుకొని ఎఫ్ఆర్ఓ

విధి నిర్వహణలో భాగంగా ప్లాంటేషన్,అడవుల్లోకి వెళుతున్న తమకు ఎదురయ్యే సమస్యలను ఎఫ్ఆర్ఓ ద్రుష్టికి తీసుకువెళ్లినా... అక్రమ కలప రవాణా దారులు,పోడు సాగుదారులు,జంతువుల వేటగాళ్ళతో మాట్లాడేందుకు సాహసించడంలేదని ఎఫ్బిఓ లు తెలుపుతున్నారు. తమ పై అధికారి తమకు ఎదురవుతున్న సమస్యలను తేలిగ్గా తీసుకోవడంతో అక్రమణ దారులు తమపై దాడులకు తెగబడుతున్నారని పేర్కొన్నారు.సహచర ఉద్యోగులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడడంలో ఎఫ్ఆర్వో పూర్తిగా విఫలమయ్యారని కొందరు ఎఫ్బి వోలు ఆరోపిస్తున్నారు. ప్లాంటేషన్, అటవీ ప్రాంతంలో ఒంటరిగా విధులకు వెళ్లే తమపై ఏ సమయంలో ఎలాంటి దాడులు జరుగుతాయో నన్న భయం గుప్పెట్లో ఉంటున్నామని వారు తెలిపారు.జిల్లా అటవీ శాఖ ఉన్నత అధికారులు తమ ఎఫ్బి ఓ లు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాలని,తద్వారా తమ విధులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని ఎఫ్బిఓ లు వేడుకుంటున్నారు.

# అక్రమ అరెస్టులతో ప్రభుత్వాన్ని నడపలేరు

## రైతులకు యూరియా ఇవ్వాలని అడిగినందుకు అరెస్టులు చేస్తారా..?

### కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-** సీఎం రేవంత్ రెడ్డి చంద్రుగొండ పర్యటన నేపథ్యంలో కొత్తగూడెం టూ టౌన్ పోలీసులు 19వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పూర్ణచందర్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి స్టేషన్ కు వెళ్లి వారిని పరామర్శించారు. యూరియా ఇవ్వడం చేతగాని ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు అరెస్టు చేస్తారా అంటూ.. ప్రశ్నించారు. యూరియా కోసం ప్రశ్నించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకోవడం సరికాదన్నారు. రైతులను లైన్లో పెట్టి సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమంగా అరెస్టు చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టూ టౌన్ సీఐతో మాట్లాడి బీఆర్ఎస్ నాయకులను విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు హుస్సేన్, రమణ, ఖాజా భక్ష్, సుందర్ పాసి,అశోక్, భాషిర్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంపురం గణేష్ మండపంలో మహా అన్నదానం..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో బుధవారం గణేష్ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదములను స్వీకరించారు. గత ఏడు రోజులుగా భక్తులచే పూజలు అందుకుంటున్న గణనాథుని సన్నిధిలో ఎంతో వైభవంగా జరిగిన కార్యక్రమానికి గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జల్లిపల్లి కిషోర్,హేమర్తి సత్యనారాయణ, జల్లిపల్లి నాగేశ్వరరావు, జల్లిపల్లి అప్పారావు,తోట రాంబాబు, గుర్రాల కృష్ణారావు, బడే దుర్గారావు, కడెం రాంబాబు, నెల్లూరు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నదాన కార్యక్రమం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని రామాలయం వద్ద ప్రతిష్టించిన వరసిద్ధి వినాయకుని మండపం వద్ద రామాలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షులు తిరుక్కోళ్లూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి యాసారపు సురేష్, కోశాధికారి కోడూరి శ్యామ్, మానాల వెంకటేశ్వర్లు, మానాల నారాయణమూర్తి , మానాల ప్రభాకర్ , కోడూరి పాపాచారి, యాసారపు తిరుపతి, తౌడిశెట్టి నాగరాజు, పిల్లి కృష్ణ, మాచర్ల వంశీ ,చెన్నూరి రాంబాబు, గడ్డం సాయి, బత్తిని సాయన్న, మానాల సతీష్, మానాల శ్రావణ్, మానాల ప్రణీత్, గౌరిశెట్టి శరత్, శ్రీరంగం శ్రీనివాస్, గుండెబోయిన లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జవ్వాజి ఏడవ వర్ధంతి సభను ఘనంగా నిర్వహిస్తాం

### తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) -** ఆదివాసీల హక్కుల పోరాటయోధుడు తుడుం దెబ్బ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవ్వాజి లక్ష్మీనారాయణ ఏడవ వర్ధంతి సభను ఘనంగా నిర్వహిస్తామని తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జవ్వాజి లక్ష్మీనారాయణ స్తూపం వద్ద ఏడవ వర్ధంతి కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 6న మండల కేంద్రంలో ఉన్న జవ్వాజి సూపం వద్ద ఏడవ వర్ధంతి సభను నిర్వహిస్తున్నామని అన్నారు. ఆదివాసిల హక్కుల కోసం జవ్వాజి ఎంతో కృషి చేశారన్నారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని జాతి ప్రయోజనాల కోసం ఆయన పాటుపడినారని అన్నారు. ఆదివాసి విద్యార్థి, యువత, ఉద్యోగ ఉపాధ్యాయులతో కలిసి తుడుం దెబ్బ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో ఆయన పాత్ర కీలకంగా సాగిందని అన్నారు. 1/70 చట్టం, పేసా చట్టం అమలుకు ఆదివాసులను తట్టి లేపి ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లారని అన్నారు.అలాంటి మహనీయుడు భౌతికంగా మన మధ్యలో లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారన్నారు. ఆదివాసి సమాజం జవ్వాజి ఏడవ వర్ధంతి సభను విజయవంతం చేసేందుకు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంపిడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు వట్టం కన్నయ్య, పూణెం శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు వజ్జ ఎర్రయ్య, కిషన్ రావు, మహేందర్, జవ్వాజి జోషి, బుచ్చయ్య, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# టీఎల్ఎంతో బోధన సులభతరం

### మండల విద్యాధికారి పార్వతమ్మ



**గుండాల, సూర్య (మేజర్న్యూస్) -** ఉపాధ్యాయ బోధన పరికరాలు తరగతి గదిలో బోధన సులభతరం చేస్తాయని మండల విద్యాధికారి పార్వతమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టీఎల్ఎం మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోధన పరికరాలతో విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యేలా భోదన చేయడానికి ఉపధ్యాయులు కృషి చేయాలని సూచించారు. రేఖాచిత్రాలు, బొమ్మలు, విత్తనాలు, కాగితాల , స్థానికంగా లభించే వివిధ వస్తువులతో ఉపాధ్యాయులు తయారు చేసిన బోధన పరికరాలను ప్రదర్శించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన 10ఎగ్జిబిట్ లను జిల్లా స్థాయి టీఎల్ఎం మేళాకు ఎంపిక చేశారు. జిల్లా స్థాయిలో మొదటి ప్రథమ స్థానం వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ రాజశేఖర్, సీసీఓ మాచర్ల రంజిత్, సీఆర్పీలు విజయ, రామచంద్రయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మగాళ్ళ రూపంలో మృగాలు

**సూర్య మేజర్ న్యూస్**




వైరా :-
వైరా లో ఓ ఇంట్లో ఉన్న బాలికపై దుగ్గిరాల రత్తయ్య 40 సంవత్సరాల అనే వ్యక్తి. మైనర్ బాలికపై అసభ్యంగా ప్రవర్తించాడు బాలిక కేకలు వేస్తూ బయటకు పరుగు తీయడంతో పారిపోతున్న నిందితుడునీ స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు ఖమ్మం జిల్లా వైరా లో ఓ ఇంట్లో వంట చేస్తున్న మైనర్ బాలికను గమనించి దుగ్గిరాల రత్తయ్య అనే వ్యక్తి (40 )బండి తాళం ఇవ్వమంటూ ఇంట్లోకి చొరబడి బాలికను వెనుక నుంచి అసభ్యంగా శరీరాన్ని తాకుతూ ముద్దు పెట్టుకొని బలాత్కారానికి ప్రయత్నించడంతో బాలిక కేకలు వేస్తూ బయటకు పరుగు తీసింది.కేకలు విని చుట్టుపక్కల ఉన్న స్థానికులు వచ్చి చూడగా ఇంట్లో నుండి బయటికి పరుగు తీస్తున్న దుగ్గిరాల రత్తయ్యను స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.నిందితుడు రత్తయ్య గతంలో కూడా కొంతమంది పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. అతనిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని స్థానికులు,బంధువులు కోరుతున్నారు.బాలిక ఫిర్యాదు మేరకు వైరా ఎస్సై పి.రామారావు ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పల్లా కిరణ్ కుమార్ శ్రీ శివ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం నగరంలోని సుగ్గుల వారి తోట ఏరియాలో శ్రీ శివ సాయి గణేష్ ఉత్సవ కమిటీ వారిచే నిర్వహించబడుతున్న శ్రీ గణేష్ ఉత్సవాల్లో భాగంగా పల్లా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. పల్లా కిరణ్ స్వయంగా పాల్గొని అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు.ఈ సందర్భ ంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ అన్నదానం చేయడం నాకు ఎంతగానో ఇష్టమైన విషయం అని, అన్నదాన కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించడం నాకు ఎంతగానో సంతోషాన్ని కలిగించిందన్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 1000 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగిందిఈ కార్యక్రమంలో శ్రీ శివ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ముఖ్యులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# మతోన్మాదం శక్తులకు వ్యతిరేకంగా ఐఖ్యతసాటి చెప్పాలి. మొహమ్మద్ సలాం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఈ రోజు దేశవ్యాప్తంగా మతోన్మాదంశ క్తులు దేశాన్ని పట్టిపిడిస్తున్నారని కుల మతాల వ్యాద్దేశాన్ని రెచ్చగొడ్తున్నారని దీనికి వ్యతిరేకంగా మతసామ్రాస్యాన్ని కాపాడుతూ ఐఖ్యంగా ఉండాలని ప్రజల్లో ఐఖ్యతసాటి చెప్పాలని మతోన్మాదం శక్తులను తరిమికొట్టలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం పిలుపునిచ్చారు. ఈరోజు స్తంభాద్రి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ప్రారంభిస్తు ఈ పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం, కార్యవర్గ సభ్యులు యానాలి సాంబశివారెడ్డి, sk సైదా, జ్వాలా నర్సింహారావు, sk అక్బర్, sd ఖాదర్, ఉపేందర్ యాదవ్, నవీన్ రెడ్డి, జిలాని, v రమణ, రవీంద్ర చారి, సత్యం, రాంబాబు, తదితరులు పాల్గున్నారు.

# చలో ప్రజా భవన్ జయప్రదం చేయండి

**– ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ .**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12న చలో ప్రజాభవన్ కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్( పి ఎస్ సి డబ్ల్యూ యు ) సత్తుపల్లి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో సమంత క్యాంపులో జేఏసీ పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించి జనరల్ బాడీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిఎస్ సి డబ్ల్యూ యు కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలో వచ్చి 20 నెలల కావస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనంలో పెంచితే రాష్ట్ర ప్రభుత్వ ఖజానా అవసరం లేదని వారు గుర్తు చేశారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ వెంటనే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు అదేవిధంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు చాలా చోట్ల పిఎఫ్ లు అందటం లేదని వేతనాలు




సక్రమంగా ఇవ్వటం లేదని వారు అన్నారు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12న జరుగు కార్యక్రమానికి కార్మికులందరూ దరఖాస్తులతో ప్రజాభవన్ తరులు రావాలని పిలుపునిచ్చారు. వేతనాలు పెంచాలని గత ఒప్పందాలు అమలు చేయాలని సింగరేణిలో లాభాల బోనస్తులు 20వేల రూపాయలు చెల్లించాలని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ అమలు చేయాలని, క్యాటగిర్రైజేషన్ సెలవులతో సహా అన్ని పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కట్ల ప్రసాదు, వై కనకయ్య, రవి వర్మ నరేష్ కె వెంకటేష్,వై ప్రసాద్, ఎండి ఖలీల్ బాబా, బి రమేష్ ఎస్ కే యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు

# వినాయక పూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**వైరాటౌన్/రూరల్(సూర్య న్యూస్):-**



వైరా మున్సిపాలిటీ పరిధి లో గల స్థానిక ఫిషరీష్ కాలనీ లో వినాయక మండపం వద్ద ఎమ్మెల్యే రామదాసు నాయక్ పూజా కార్యక్రమంలో పాల్గొని అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్,రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరావు,పీసీసీ ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ,కట్ల రంగారావు,పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బోళ్ల గంగారావు,పమ్మి అశోక్, కమిటీ సభ్యులు ఖమ్మం మీరా,మల్రాజ్ ప్రసాద్,కట్ల నవీన్,షేక్ బిబాసాహెబ్,షేక్ మున్నా,చరణ్ గణేష్,సాదిక్, సమీర్, ఉస్మాన్, విక్రమ్, అఫ్రోజ్, సాయి, ఇంద్ర, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ జె సి కృష్ణ



**సూర్య ఖమ్మం టౌన్ న్యూస్**



ఖమ్మం నగరం లోని 46 వ డివిజన్ లో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం(03బి09బి25)న ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆర్ జె సి కృష్ణను సాల్వాతో ఘనంగా సన్మానించారు

# లంబాడీలపై పెద్ద కుట్ర

**-సిఎం బాధ్యత వహించి ఫుల్‌స్టాప్ పెట్టాలి**
**- బస్సు యాత్ర చేసి, -స్థానిక సంస్థల ఎన్నికల్లో లంబాడీల సత్తా చూపిస్తాం**
**-జిఓ 3ని రద్దు చేసినప్పుడు ఎక్కడికి పోయారీ ఆదివాసీ ఎంఎల్ఏలు,-బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్**





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

రాష్ట్రంలో లంబాడీలపై పెద్ద కుట్ర జరుగుతోందని, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలని బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్ డిమాండ్ చేశారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి భద్రాద్రి జిల్లా పర్యటన సందర్భంగా లంబాడీల నాయకులను, యువతను అరెస్టు చేశారని, వెంటనే బేషరత్‌గా వారిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. లంబాడీలు ఎస్‌టిలు కాదంటూ తెల్లం వెంకట్రావ్, సోయం బాబూరావు కోర్టులో పిటిషన్ వేశారని, ఇది చెల్లదని, వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెల్లం వెంకట్రావ్‌తో మాట్లాడి పిటిషన్‌ను ఉపసంహరించుకునేలా చేస్తానని ఓ అధికార పార్టీ ఎమ్మెల్యే తనతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. లంబాడీలను అశ్రద్ధ చేస్తే ప్రభుత్వం తగిన మూల్యం చేయించుకోవాల్సి వస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో బస్ యాత్ర చేస్తామన్నారు. ఇది పాలేరు నుండి ప్రారంభమవుతుందన్నారు. అంతేగాకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చూపుతామన్నారు. ఏజెన్సీ ఏరియాలో ఉద్యోగాలు కల్పించిన జిఓ 3ని కొట్టివేసినప్పుడు ఆదివాసీ ఎంఎల్‌ఏలెవ్వరూ నోరుమెదపలేదన్నారు. ఇప్పుడు మాత్రం గిరిజనుల మాత్రం విద్వేషాలు పెంచుతున్నారన్నారు. వెంటనే కోర్టులో వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ధరావత్ వీరన్న,దేవేందర్, శ్రీకాంత్, బానోత్ తులసీ బాయి, చందావత్ నరేంద్ర నాయక్, ధరావత్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పనులకు స్థలసేకరణ వేగవంతం చేయండి..

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-కాజీపేట విజయవాడ మూడవ లైన్ కు జిల్లాలో స్థల సేకరణ పూర్తి చేయాలి, -కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ వివిధ అభివృద్ధి కార్ర్యకమాల పురోగతి పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కాజీపేట -విజయవాడ రైల్వే మూడవ లైన్ ప్రాజెక్ట్ చాలా ప్రాధాన్యత కలిగినదని, ఈ లైన్ ఏర్పాటుతో రైళ్ల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, భవిష్యత్ రైల్వే ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిపాలన యంత్రాంగం అన్ని విధాల సహకరించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతికి కావాలసిన స్థల సేకణ పై కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ మనోజ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్టారావు తో కలిసి జిల్లా కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కాజీపేట - విజయవాడ రైల్వే మూడవ లైన్ ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణ తుది దశలో ఉందని తెలిపారు. ఈ భూ సేకరణ పూర్తి కావడమే ప్రాజెక్ట్ వేగవంతానికి కీలకమతుందని అన్నారు.

ఈ మూడవ లైన్ పూర్తి అయితే రైళ్ల రాకపోకలు వేగవంతం అవుతాయని, ముఖ్యంగా హైదరాబాద్- విజయవాడ- విశాఖపట్నం -చెన్నై మార్గాల్లో ట్రాఫిక్ తగ్గిపోతుందని వివరించారు. రైళ్ల ఆలస్యం తగ్గిపోవడంతో ప్రయాణికులకు, అలాగే పరిశ్రమలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు నాటికి పనులు పూర్తి చేసి, ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లాలని, భూ సేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. ఈ సమీక్ష లో రెవెన్యూ, సర్వే విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంటలు నమోదు చేసుకోవాలి..!

**-ఏ. వో. బి. తారా దేవి.**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
పంటల నమోదు గురించి రైతు సోదరులందరూ తమ క్లస్టర్ పరిధిలోని అనగా కామేపల్లి, కోమినేపల్లి ,కొత్త లింగాల ,మద్దులపల్లి ,ముచ్చెర్ల ,పొన్నెకల్లు ,వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి సాగు చేసిన పంటల వివరాలను సర్వే నెంబర్లు వారీగా పంటలను నమోదు చేయించు కోవాల్సిందిగా వ్యవసాయ శాఖ ద్వారా తెలియజేసి నారు. అదేవిధంగా ఈ సంవత్సరం డిజిటల్ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నమోదు చేయడం జరుగుతుంది మరియు పత్తి, వరి , పెసర , కంది,ఉద్యానవన పంటలు ,మొదలగు పంటలను అమ్మకాలు జరిపేటప్పుడు ఆన్లైన్ లో నమోదు తప్పనిసరి చేసినందున మరియు పంట నమోదు అనేది రైతు భరోసా కి తప్పనిసరి చేసినందున, రైతులందరూ కూడా పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలి. ఈ పంట నమోదు కార్యక్రమం అక్టోబర్ 25 లోపు చేయించుకోవాల్సిందిగావారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఏఓబి తారా దేవి. కొమ్మినేపల్లి క్లస్టర్ ఏఈఓ బి భాస్కర్. డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి బాల గణేష్ నికి విశేష పూజలు

**-పది సంవత్సరాలుగా మట్టి వినాయకుని ప్రతిష్టిస్తున్న ఆర్యవైశ్య కమిటీ, -మహిళలచే విష్ణుసహస్రనామాలు హనుమాన్చాలీ సాపారాయణం**

**వైరా సూర్య ఆర్ సిః**
వైరా లోని స్థానిక వాసవి కళ్యాణమండపంలో ఆర్యవైశ్య మండల సంఘం మరియు వాసవి యూత్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా మట్టి గణపతితో నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఉత్సాహంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వాసవి కళ్యాణ మండపంలో ఎనిమిది అడుగుల మట్టి బాల గణపతిని విగ్రహాన్ని నిలబెట్టారు గణనాథునికి భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 10 సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ వజినేపల్లి చక్రవర్తి వనమా మల్లికార్జునరావు విగ్రహ దాత సంక శ్రీనివాసరావు తెలిపారు పర్యావరణాన్ని కాపాడటం ముఖ్యదేయమని అందుకే ఈ మట్టి విగ్ర హాలు నిలబడుతున్నామని తెలిపారు ప్రతి సంవత్సరం ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో రోజుకొక రీతిగా నిర్వహిస్తున్నామని 108 వివిధ రకాల పిండి వంటలతో ప్రసాదాలు ఒకరోజు గణేశునికి అందించామని వారు తెలిపారు నవరాత్రి ఉత్సవాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అర్చకులు రాంబాబు మాట్లాడుతూ రక రకాల మట్టి విగ్రహాలను ప్రతి సంవత్సరం ప్రతిష్టించడం జరుగుతున్నాయని అన్నారు 32 గణపతులు



ఉన్నారని 32 గణపతుల్లో బాలగణపతి ఈ సంవత్సరం నిలిపారని తెలిపారు బాలగణపతి లక్ష్మీ గణపతి చప్పరిగణపతి వశిష్ట గణపతి రకరకాలుగా ఉన్నాయని ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క ఆకారాన్ని ఇక్కడ ప్రతిష్ట జరుగుతుందని అర్చకులు వివరించారు బాలగణపతి కి పూజలు నిర్వహిస్తూ వచ్చిన భకు_ులు కూడా చూసి పరవశించి పోతున్నారని పీటల మీద కూర్చొని



భక్తులు ఉదయం సాయంత్రం అత్య ంత వైభోపేతంగా భక్తిశ్రద్ధలతో పూజా కార్య క్రమా లు నిర్వహిస్తున్నారని తెలిపారు అదేవిధంగా వాస వి మహిళా యూత్ ఆధ్వర్యంలో లలిత సహస్ర పారాయణం విష్ణు సహస్ర పారాయణం హను మాన్ చాలీసా పారాయణం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిద్ధి బుద్ధి వినాయకునికి కళ్యాణ మహెూత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు అనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు

## అన్నదానం అభినందనీయం...

**- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని అన్నదానం చే యడం అభినందనీయ మని సిపిఐ జిల్లా కార్య దర్శి దండి సురేష్ అన్నా రు. బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులా పురం ఎస్సీ కాలనీలో ఫ్రెండ్స్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. సురేష్- రాజేశ్వరి దంపతులు వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు చేశారు. వీరిని కమిటీ సభ్యులు శాలువతో సత్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. నవరాత్రిలో చూపిన నిగ్రహాన్ని, శోభాయాత్రలో సైతం చూపించాలన్నారు. అలాగే కామంచికల్ లోని నాలుగో వార్డులో స్నేహ యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదానాన్ని సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, మండల సమితి సభ్యులు దండి రంగారావు, ఘనపరపు వీరన్న, మామిడి సుదర్శన్ రెడ్డి, వెన్నం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో వెట్టి చాకిరి

**-మా ఇష్టం అంటున్న పాఠశాల ఉపాధ్యాయుడు**



**వైరా సూర్య రూరల్ న్యూస్**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు బ్రాహ్మణపల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో విద్యార్థినీలతో వెట్టిచాకిరి చేపిస్తున్న విషయం ఆలస్యంగా తెలుగులోకి వచ్చింది, బుధవారం పాఠశాలలో విద్యార్థులు తో రకరకాల పనులు చేపిస్తున్న విషయాన్ని మీడియా ప్రతినిధులు గమనించారు ,ఈ క్రమంలో విద్యార్థులతో ఎందుకు అలా పనిచేపిస్తున్నారు చదువుకుందామని పాఠశాలకు వచ్చిన విద్యార్థినీలకు మీరు చెప్పే విద్యా బోధన అని ప్రశ్నించగా అంతా మా ఇష్టం మేము వేట్ట చాకిరి చేపించుకుంటాం తర్వాతే చదువు చెబుతాం ఎవరికి ఏమి చెప్పవలసిన అవసరమాకు లేదు మేము చెప్పిందే ఇక్కడ వేదం అనే విధంగా అక్కడే ఉపాధ్యాయుడువిధానం కనిపిస్తుంది ప్రభుత్వం పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని అన్ని సౌకర్యాలు కనపడుస్తుంటే దానికి విరుద్ధంగా ఇక్కడ ఉపాధ్యాయులు వారితో వెట్టిచాకిరి చేపిస్తున్నారు పాఠశాల కి వచ్చిన విద్యార్థులు పాఠశాల ఆవరణను శు భ్రపరచాలి, తరగతి గదులు శుభ్రపరచాలి అన్ని వారే చేయాలి మీరు మాత్రం చూస్తూ కూర్చు ఉంటారు, ఉపాధ్యాయులు విద్యాబుద్ధులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన వారు విద్యార్థినిలతో ఇలా చాకిరి చేపిస్తే వారికి విద్య ఏ విధంగా అందుతుంది జిల్లా విద్యాశాఖ అధికారి. తక్షణమే పాఠశాలలో విద్యార్థులపై విద్యార్థులతో వ్యక్తి చాకిరి చేపిస్తున్న ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## లీలా సుందరయ్య నగర్ లోగణనాథుడికి ప్రత్యేక పూజలు

**-సాయి గణనాథ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం**



**వైరా సూర్య రూరల్ న్యూస్**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని లీల సుందరయ్య నగర్ లో ఏర్పాటుచేసిన సాయి గణ నా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోని గణనాథుని బుధవారం వైరా తాసిల్దార్ శ్రీనివాసరావు వైరా ఎస్సై పి రామారావు తోపాటు పలువురు ప్రభుత్వ అధికారులు నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు ప్రారంభించారు ఈ అన్నదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ప్రతి సంవత్సరం లీల సుందరయ్య నగరంలో సాయి ఖజానా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతాయి ప్రతిరోజు పూజా కార్యక్రమానికి వందన సంఖ్యలో భక్తులు పాల్గొని గణనాథుని పూజిస్తారు వైరాలోనే లీలా సుందరయ్య నగర్ గణనాథుడు అంతే ప్రత్యేక పూజలకు నిలయం అనే వాదన మాట ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రులు సందర్భంగా వినిపిస్తుంది.

# కోతకు పనికి రాకుండా పోయిన పెసర పంట కు నష్టపరిహారం అందించాలి

**-వ్యవసాయ అధికారి కి రైతులు వినతి**

**-ఇతర జిల్లాలు తోపాటు ఖమ్మం జిల్లా రైతులకు పంట నష్టపరిహారం అందించాలి**

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**సూర్య మేజర్ న్యూస్ వైరా :-**

వైరా మండలం లో ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పెసర పంట ఇటీవల కురిసిన వర్షాలకు కోయకుండా పోయింది అని నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందించాలని వైరా మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించి వ్యవసాయ అధికారి మాయన్ మంజుఖాన్ కు రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు, ఇతర నష్టం కు రెండు వందల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసింది అని అందులో ఖమ్మం జిల్లాలో జరిగిన పంట నష్టపరిహారం కు అవకాశం ఇవ్వలేదని ఖమ్మం జిల్లా లో ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పెసర పంట కోతకు పనికి రాకుండా పోయిందని ఒక వైరా నియోజకవర్గ పరిధిలో వేయి ఎకరాల పైగా పెసర పంట కోయకుండా పోయింది అని అన్నారు,కొన్ని ప్రాంతాల్లో పత్తి దెబ్బతిన్నది, మరికొన్ని చోట్ల వరి పోలాలు దెబ్బతిన్న పరిస్థితి నెలకొంది అని వ్యవసాయ అధికారులు ద్వారా సర్వే జరిపి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, రాష్ట్ర రైతు సంఘం నాయకులు ఆళ్ళ రాంబాబు, అమరనేని అప్పారావు, వెంపటి రాజా, రాజేంద్ర ప్రసాద్, శ్రీరామనేని ప్రసాద్, కంచర్ల శ్రీనివాసరావు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5వ తేదీన గ్రామపాలన అధికారులకు నియామక పత్రాల జారీ

**- సిసిఎల్ఏ లోకేష్ కుమార్**

**-గ్రామ పాలనాధికారుల నియామక పత్రాల అందజేత ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిసిఎల్ఏ**

**-సీసీఎల్ఏ లోకేష్ కుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**



సెప్టెంబర్ 5వ తారీఖున సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ లో జీపీఓలకు అందించే నియామక ఉత్తర్వు పత్రాల పంపిణీ పై చేయవలసిన ఏర్పాట్ల పై రెవెన్యూ సీసీఎల్ఏ కార్యదర్శి లోకేష్ కుమార్ బుధవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు .గ్రామపాలనాధికారి పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వు పత్రాలు అందించనున్నట్లు సిసిఎల్ఏ అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా అభ్యర్థుల హాజరుకు ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైదరాబాద్ మాదాపూర్‌లోని హెచ ఐసీసీ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 307మందిని హైదరాబాద్ లో జరిగే కార్యక్రమంలో నియామక పత్రాలు అందుకుం టారన్నారు. 6 ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి కార్యక్రమానికి తీసుకెళ్ళేందుకు భోజనం, వసతులు సమకూర్చేనట్లు వివరి ంచారు. 307 మంది గ్రామ పాలనాధికారులకు వారి సొంత మండలంలో కాకుండా ఇతర మండలాలలో నియమించేందుకు గురువారం జిల్లా కలెక్టరేట్ లో కౌన్సిలింగ్ ద్వారా ఎంపికైన క్లస్టర్లకు ఉత్తర్వులు ఇస్తామని కలెక్టర్ వెల్లడించారు. హైదరాబాద్ లో జరిగే కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష లో డీఆర్ఓ ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ సోలార్ విలేజ్ స్కీం పై అవగాహన..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

గ్రామ ప్రజల్లో సౌరశక్తి వినియోగం పై (మోడల్ సోలార్) అవగాహన కార్యక్రమాన్ని బుదవారం తనికెళ్ళ కొనిజర్ల గ్రామాలలో నిర్వహించారు. పెద్దగోపతి సబ్ స్టేషన్, కొనిజర్ల సబ్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సోలార్ వినియోగ అవగాహన కార్యక్రమంలో ఏడిఏ తిలక్, జిల్లా మేనేజర్ రెడ్ కో అజయ్ కుమార్ పాల్గొని సోలార్ ఏర్పాటు చేసుకోవడంలో కలిగే లాభాలను,లబ్ధి పొందే విధానాల గురించి వివరించారు. మోడల్ సోలార్ విలేజ్ స్కీం కింద ఎవరైనా ఈ పథకాన్ని వినియోగించుకోవ చ్చని,రాయితీ కూడా వస్తుందని తెలిపారు. ఈఅవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ ప్రజల్లో ఉన్న సందేహాన్ని నివృతం చేశారు. ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో ఏఈలు రాయల సురేష్,కాశిమల్ల రాజరత్నం ఆధ్వర్యంలో మోడల్ సోలార్ విలేజ్ స్కీం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కోసూరు శ్రీనివాసరావు,సొసైటీ వైస్ చైర్మన్ నెల్లూరు రమేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, రాయల పుల్లయ్య,మోషే విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వడ్డెర కాలనిలో మహా అన్నదానం..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని చిన్నగోపతి గ్రామంలో గల వడ్డెర కాలనీ వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నవరాత్రులు పురస్కరించుకొని అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని భావంతో కాలనీవాసులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సిపిఐ పార్టీ మండల నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ దేరంగుల లక్ష్మయ్య, చల్లా లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, తడికమళ్ళ వెంకటేష్, జూనియర్ మహేష్,లక్ష్మణ, నరసింహా రావు,చెల్లనాగేశ్వరావు,పందిల్ల పరమేష్, దేరంగుల.పుల్లారావు,నాగరాజు,వీరస్వామి,గోపి,హనువంతు,మహిళ భక్తులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం అదవి మద్దులపల్లి గ్రామంలోని శ్రీగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మహన్నదానం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని సన్నిధిలో అన్నప్రసాదం ను స్వీకరించారు. గణపతి మాలలు ధరించిన స్వాములు భక్తి శ్రద్ధలతో బోజ్జగణపయ్య ను కొలుస్తూ,భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.

## వడ్డెర కాలనిలో మహా అన్నదానం..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని చిన్నగోపతి గ్రామంలో గల వడ్డెర కాలనీ వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నవరాత్రులు పురస్కరించుకొని అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని భావంతో కాలనీవాసులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సిపిఐ పార్టీ మండల నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ దేరంగుల లక్ష్మయ్య, చల్లా లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, తడికమళ్ళ వెంకటేష్, జూనియర్ మహేష్,లక్ష్మణ, నరసింహారావు, చెల్లనాగేశ్వరం రావు,పందిల్ల పరమేష్, దేరంగుల.పుల్లారావు,నాగరాజు, వీరస్వామి,గోపి హనుమంతు,మహిళ భక్తులు పాల్గొన్నారు.

## వినాయక పూజ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి అజయ్ కుమార్ పిప



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరంలోని 45వ డివిజన్ మామిళ్లగూడెంలో మోరంపూడి సాయికృష్ణ ఆహ్వానం మేరకు వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవి కిరణ్, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు బుడిగం శ్రీనివాస్ రావు, నాగండ్ల కోటేశ్వరరావు మరియు కోలేటి రాధాకృష్ణ, దామా లలిత్ చౌదరి, శివకృష్ణ ప్రసాద్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో

-మధ్యాహ్నం భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందే

-ఎంపీడీఓ.యం.యర్రయ్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందేనని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను బుధవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య తో పాటు పలు అంశాల పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం ను చేశారు.నాణ్యత పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పాఠశాలలో మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.నిర్లక్ష్యం వహించకుండా అప్రమతంగా



ఉండాలని సూచించారు.పాఠశాల ఆవరణలో పిచ్చి గడ్డి లేకుండా ఎప్పటికప్పుడు తీయించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.వివిధ రకాల పూల మొక్కలతో కలకలలాడి విధంగా మంచి ఆరాధకరమైన వాతావరణంలో పాఠశాలలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి.బి.చలపతిరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి వెళ్లిన ఐఎన్టీయూసీ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూ స్)-**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు ప్రారంభోత్సవం చేసిన అనంతరం దామరచర్ల లో భారీ బహిరంగ సభ లో పాల్గొన్నారు.వారితోపాటు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, సూపర్వైజర్లు, డిఎల్ఆర్ కార్మికులు, భారీ ఎత్తున తరలి వెళ్లి బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేశారు.

## కొత్వాల నాయకత్వంలో సీఎం బహిరంగసభకు భారీ జన సమీకరణ



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**
చంద్రు గొండ లో బుధవారం జరిగిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వం లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో పాల్వంచ నుండి భారీ జన సమీకరణ జరిపారు. పాల్వంచ మండల, పట్టణాల నుండి సుమారు 4వేల మంది మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా చంద్రుగొండ సభకు తరలివెళ్లారు.

**39వ డివిజన్ లో (3-09-25) ఈరోజు శ్రీనివాస కళ మందిరం వారి ఆధ్వర్యంలో శ్రీ వరసిద్ధి వినాయక కమిటీ వారి మండపంలో చిన్నారులతో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు**



## పాండురంగాపురంలో గణేశునికి రూ:11 లక్షలతో అలంకరణ.



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**
మండలపరిధిలోని పాండురంగాపురం రామాలయం సెంటర్ లో రామాలయం కమిటీ కుర్రాళ్ళు ఆధ్వర్యంలో బుధవారం శ్రీ వర సిద్ధి వినాయకుడికి రూ 11 లక్షల 1116 లతో అలంకరిం చడం జరిగింది. ఈ కార్యక్ర మంలో కమిటీ సభ్యులు ఆర్తిమల్ల శ్రీకాంత్ , ఇలవాల భరత్ రెడ్డి,దేవినేని పవన్ , గుండా ఫణి కిషోర్ రెడ్డి, కోటి శ్రీకాంత్, కోటి విజయభాస్కర్, వంశీకృష్ణ, చందు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రాజకీయ పార్టీలు దివ్యాంగులకు అవకాశం కల్పించాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు దివ్యాంగుల కు అవకాశం కల్పించాలని టీడీజేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య కోరారు. మండలం లోని చెన్నారంలో బుధవారం సంఘం సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు...మండలం లోని ప్రతీ పంచాయతీలో వార్డులను దివ్యాంగులకు ఏకగ్రీవం చేయాలని అందుకు అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. అదే విధంగా ప్రతీ పార్టీ నాలుగు గ్రామ పంచాయతీలను దివ్యాంగులకు సర్పంచ్ అభ్యర్థులుగా ప్రకటించాలని కోరారు. రాజకీయంగా దివ్యాంగులు ఎదిగేందుకు సహకరించాలని కోరారు. సంఘం తరుపున పోటీ చేసిన దివ్యాంగుల స్థానాల ను ఏకగ్రీవం చేసేందుకు సహకరించాలని కోరారు. తమ సమస్యలను పరిష్కరించేందుకు తాము స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలవాలని కోరారు. సంఘం తరఫున పోటీ చేసిన దివ్యాంగుల స్థానాలను ఏకగ్రీవం చేసేందుకు సహకరించాలని కోరారు. తమ సమస్యలను పరిష్కరించేందుకు తాము స్థానిక సంస్థల ఎన్నికల బరిలు నిలవాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రామకృష్ణ భాస్కరరావు, నాగరాజు రామారావు,లక్ష్మీ,వెంకన్న, పుల్లయ్య,నాగలక్ష్మి, రేణుక,వెంకటమ్మ, నాగేశ్వరరావు,సువర్ణ పాల్గొన్నారు.

## బ్రహ్మయ్యను ఆప్యాయంగా పలకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో పర్యటనలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని బహిరంగ సభకు హాజరైన ముఖ్యమంత్రి స్టేజి మీదకు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యను, ఇలా రా అంటూ స్టేజి మీదకు పిలిపించుకొని ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో హాజరైన బహిరంగ సభలకు ఆయన బ్రహ్మయ్యకు ప్రత్యేక గుర్తింపు ఇస్తూ ప్రతి కార్యక్రమంలో ఆయనను పలకరించడం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## బర్రెల కాపరిని కాపాడిన కాంగ్రెస్ నాయకులు

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-**



చంద్రుగొండమండలంలో బుధవారం జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ఇల్లందు కాంగ్రెస్ నాయకు మార్గమధ్యంలో ఒక బర్రెల కాపరి అపస్మారక స్థితిలో పై ఉండటాన్ని గమనించారు. వెంటనే 108 అంబులెన్స్ ను తెప్పించి ఆసుపత్రికి తరలించారు. కాంగ్రెస్ పార్టీ ఇల్లందు మండల అధ్యక్షులు పులి సైదులు, పిఎసిఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, మాజీ సర్పంచ్ చీమల వెంకటేశ్వర్లు తదితరులు కారులో ఇల్లెందుకు వస్తుండగా పశువుల కాపరి రోడ్డుమీద పడి ఉండడాన్ని గమనించి వెళ్లి పలకరించారు. ఏమి మాట్లాడకపోవటంతో చుట్టుపక్కల పశువులను మేపుతున్న వారిని పిలిచి అడగగా అతని పేరు శంకరయ్య అని, బర్రెలను మేపుతుంటాడని, అప్పుడప్పుడు పిడుసు వస్తున్నదని తెలపడంతో వెంటనే 108 అంబులెన్స్ ను పిలిచి కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి వర్యులు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం నగరంలోని 45వ డివిజన్ మామిళ్లగూడెంలో మోరంపూడి సాయికృష్ణ ఆహ్వానం మేరకు వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారి వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవి కిరణ్, బీఆర్ఎస్ పార్టీ కార్పోరేటర్లు బుడిగం శ్రీనివాస్ రావు, నాగండ్ల కోటేశ్వరరావు గారు మరియు కోలేటి రాధాకృష్ణ, దామా లలిత్ చౌదరి, శివకృష్ణ ప్రసాద్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఎలక్ట్రీషన్లకు ప్రమాద బీమా 10 లక్షల పెంచాలి- జడల అంజయ్య






**కల్లూరు, సెప్టెంబర్ 3 (సూర్య న్యూస్):**
రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులైన ప్రతి ఒక్కరితో పాటుగా ప్రైవేట్ ఎలక్ట్రీషన్లకు కార్మిక శాఖ ద్వారా అందిస్తున్న ప్రమాద బీమాను 10 లక్షల వరకు ప్రభుత్వం పెంచాలని ప్రైవేట్ ఎలక్ట్రీషన్ల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జడల అంజయ్య ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పట్టణంలోని మధిర రోడ్డులో గల ఇమేజ్ ఫంక్షన్ హాల్ నందు కల్లూరు మండల అధ్యక్షుడు పథకమూడి నరసింహచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రైవేట్ ఎలక్ట్రీషన్ల తొమ్మిదవ వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంతో ప్రమాదకరమైన విద్యుత్ రంగాన్ని ఆసరా చేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల మంది కార్మికులు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని, ఆ క్రమంలో విద్యుత్ ప్రమాదానికి గురైతే కనీసం పక్కనున్న వారు కూడా సహాయం చేయలేని స్థితిలో ఘోరంగా తమ ప్రాణాలను కోల్పోయి తమ కుటుంబాలను కష్టాలపాలు చేసుకుంటున్నారని, అటువంటి కుటుంబాలు ఆదుకోవటానికి ప్రమాద బీమా 10 లక్షల రూపాయలతో ప్రమాద బీమా తో పాటుగా, తద్వారా వితంతువులుగా మారిన మహిళలకు 5000 రూపాయలు పెన్షన్ మంజూరు చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. వారి పిల్లలకు ప్రభుత్వమే ఉచిత విద్యను అందించాలని ఆయన అన్నారు. భవన నిర్మాణ రంగంలో, సమయపాలన లేకుండా 24 గంటలు పని చేసే కార్మికులు ప్రైవేటు ఎలక్ట్రీషన్లని కితాభించారు. చాలు చాలు నాదాయంతో కుటుంబాలను పోషించుకుంటూ సరైన సమయానికి తిండి లేక పనులు చేస్తూ 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి దీర్ఘకాలిక వ్యాధులు చోకడంతో తమ పిల్లల్ని చదివించలేక కుటుంబాన్ని పోషించలేక అవస్థలు పడుతున్న 50 సంవత్సరాలు దాటిన ప్రైవేటు ఎలక్ట్రీషన్ లందరికీ 5000 రూపాయలు పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి ఎలక్ట్రీషన్కు బ్యాంకు లింకేజీలతో సంబంధం లేకుండా కార్మిక శాఖ ద్వారా సగం సబ్సిడీతో లక్ష రూపాయలు రుణ సౌకర్యం అందించాలని కోరారు. ఎలక్ట్రీషన్ లందరూ ఐకమత్యంగా పనిచేసుకొని ఆత్మగౌరవంతో జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన విద్యుత్ ఏఈ పి. వెంకట్ మాట్లాడుతూ త్రీఫేస్ విద్యుత్ వైరింగ్ లో లోడు సమానంగా మూడు పేసులకు అందేలా వైరింగ్ చేస్తూ విద్యుత్ వృథాను అరికట్టాలని సూచించారు. మండలంలో అన్ని గ్రామాలలో ఉన్న ప్రైవేట్ ఎలక్ట్రీషన్ లందరూ విద్యుత్తు లైన్ల వలన కానీ ట్రాన్స్ఫార్మర్ల వలన కానీ ఏదైనా ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉన్నప్పుడు విద్యుత్ శాఖ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఆ సమాచారం డైరెక్ట్ సిబ్బందికి గాని తనకు గాని ఇవ్వాలని వారి సెల్ నెంబర్ ను, విద్యుత్ శాఖ ఎమర్జెన్సీ నెంబర్ను కూడా వారు అందరికీ తెలియజేశారు. 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు మండల ఎలక్ట్రీషన్ అందరికీ తెలియజేశారు. అనంతరం సభ నిర్వాహకులు అతిధులందరినీ శాలువాలతో, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ జిల్లా అధ్యక్షులు ధర్నా బాలరాజు, ఉపాధ్యక్షులు వీరబాబు,ప్రధాన కార్యదర్శి ఎస్ కే హాసిన్ షరీఫ్, కోశాధికారి వెంకటేశ్వర రెడ్డి, మండల గౌరవ అధ్యక్షులు జూపూడి జయరాజు, మీర్జా కమల్షా బేగ్, వలసల సురేష్, ఎస్.కె మోషన్ పాషా, ధర్నాసి కరుణాకర రావు, నయీమ్ భాష, భాష రాము, హరి, సంపసాల శ్రీనివాసరావు, ఎలక్ట్రీషన్లు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా,అంబేద్కర్ జాతీయ అవార్డు, అందుకోనున్న ప్రముఖ సీనియర్ జర్నలిస్టు ఎం బాబురావు..

**-సెప్టెంబర్ 5న విశాఖపట్నంలోని ప్రముఖుల సమక్షంలో డాక్టరేట్,అవార్డుప్రధానం..పలు సేవా కార్యక్రమాల పట్ల గుర్తించిన ఇంటర్నేషనల్ యూనివర్సిటీలు ఇవ్వనున్న గౌరవం.**

**కొణిజర్ల సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 3**
ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామానికి చెందిన నిరుపేద సన్న కారు రైతు కుటుంబంలో పుట్టినప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, ఇండి యన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపా ధ్యక్షులు ఆంధ్రప్రభ రిపోర్టర్ మోటపోతుల బాబురావు కుఅరుదైన గౌరవ పురస్కారాలు దక్కనున్నట్లు బుధ వారం తెలియజేశారు.డేస్ప్రింయింగ్ఇంటర్నేషనల్ యూని వర్సిటీ,అమెరికా,ఇండియా సంయుక్త ఆధ్వర్య ంలో చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారి సహకారంతోడాక్టరేట్ పట్టా తో పాటు,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ మహనీయుని యొక్క జాతీయ సేవా రత్న అవార్డు పురస్కారంప్రముఖుల సమక్షంలో వారి చేతుల మీదగా అందుకోవటం జరుగుతుందని బాబురావు తెలిపారు. సెప్టెంబర్ 5నఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలో పబ్లిక్ లైబ్రరీలో అంగరంగ వైభవంగా జరగనున్న కార్యక్రమంలో అందుకోవటం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని చెప్పారు.గతంలోస్వర్గీయ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం,నోబెల్ బహుమతి గ్రహీత లోకమాతగా గుర్తింపు పొందిన మదర్ తెరిసా జాతీయ అవార్డులను కూడా అందుకున్న విషయాన్ని సందర్భంగా వారు గుర్తు చేశారు.గత 24 సంవత్సరాలుగా పత్రిక రంగంలో వివిధ పత్రికల్లో పని చేస్తూ నీతి నిజాయితీ నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వ పక్షాన ప్రజల పక్షాన వారిదిగా ఉంటూ పత్రిక రంగంలో మంచి గుర్తింపు పొందడం జరిగిందని చెప్పారు.పత్రికా రంగంలో పని చేస్తూ వివిధ సేవా కార్యక్రమాల్లో తమకున్న శక్తి మేర నిరుపేద విద్యార్థులు ,వృద్ధులు,అందులో విధి వక్రీకరించి అంగవైకల్యం కలిగిన వారికి నిరుపేదలకు తమ సహకారం అందించడం జరిగిందని చెప్పారు.తమ సేవలను పత్రిక రంగంలో తమ నిబద్ధత నీతి నిజాయి తీలను గుర్తించినటువంటి యూనివర్సిటీలు తమకు ఈ గౌరవాలు పురస్కారాలు అందిస్తున్నారని చెప్పారు.ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా పత్రిక రంగంలో పని చేస్తూ పలు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్న నాకుఇంత గొప్ప



అవకాశం భాగ్యం రావడం తన పునర్జన్మ సుకృతంగా భావిస్తున్నట్లు చెప్పారు.మారుమూల ప్రాంతమైన సింగరాయపాలెంలో మోటపోతుల చిన్న పెద్దలు పిచ్చమ్మ దంపతులకు ఐదో సంతానంగా జన్మించిన నేను ఎన్నో కష్టనష్టాలు ఇబ్బం దులు అవరోధాలు ఆర్థిక పరిస్థితులను దాటుకొని ఇటువంటి గొప్ప అవకాశాలు రావడానికి నన్ను కన్న నా తల్లిదండ్రులకు,నా కుటుంబ సభ్యులకు,నేను పుట్టిన నా గ్రామానికి ఎప్పుడు రుణపడి ఉంటానని బాబురావు చెప్పారు. ఈ అవార్డులతో నా బాధ్యత మరింత పెరిగిందని రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు పత్రిక రంగంలో మరింత నీతి నిజాయితీతో పనిచేసి ఎందరికో మేలు జరిగే విధంగా అనేకమైనటువంటి కథనాలు రాసి ఈ సమాజాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తానని నాకు ఇంతటి అవకాశం రావడానికి సహకరించినటువంటి అనేకమంది ప్రముఖులకు బంధువులకు మిత్రులకు స్నేహి తులకు పుర ప్రముఖులకు నా శ్రేయోభిలాషులకు నా హృద య పూర్వక మైనటువంటి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు చెప్పారు.

# కేబుల్ ఆపరేటర్ల సమస్యను పరిష్కరించండి.....

**-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి కి వినతిపత్రం అందజేత**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
చింతకాని%-%కొణిజర్ల మండల కేబుల్, నెట్ ఆపరేటర్ల రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఈ రెండు మండలాల్లో ఆపరేటర్లను పోల్ చార్జీలు పేరుతో బిల్లులు కట్టాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నాటి నుండి గత 20 సంవత్సరాలుగా పోల్స్ ట్యాక్స్ చెల్లించి కేబుల్, నెట్ సర్వీసులు నడిపిస్తున్నామని వారు తెలిపారు. అయితే 2020లో వైరాకు చెందిన నెలవెల్లి రామారావు లేటు, ఇడి మరియు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఈ రెండు మండలాల్లోని పోల్స్ ను తిరిగి లెక్కించారని, అనంతరం ఏఈ లు పంపిన నివేదిక ఆధారంగా ఇ.ఆర్.ఓ. కార్యాలయం భారీ బిల్లులు పంపిందని తెలిపారు. ఈ సమస్యపై ఆపరేటర్లు ఎస్ఈ ని సంప్రదించగా, ఇది మాపరిధిలో లేదు, పై నుంచి వచ్చిన ఆదేశాల మేరకు రిపోర్ట్ పంపాల్సి వచ్చింది" అని సమాధానం ఇచ్చారని వివరించారు. ఫలితంగా చింతకాని, కొణిజర్ల మండలాల్లో కేబుల్ సర్వీసులు కొనసాగించడం కష్టమవుతోందని తెలిపారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే అమ్మా ఫౌండేషన్ అధినేత, మల్లు నందిని తో ఫోన్ ద్వారా మాట్లాడారు. నందిని సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని ఆపరేటర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి గోవిందరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ తూము కోటేశ్వరావు, మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, నాయకులు నాగసుర రెడ్డి, వంగూరి రమేష్, పానకాల రాంబాబు, అలాగే చింతకాని మండల కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు

# సైబర్ క్రైమ్ నివారణకు విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన

**ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మెజర్ న్యూస్ :**
ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్, ఖమ్మంలో సైబర్ క్రైమ్, ఇన్ఫర్మేషన్ అండ్ సెక్యూరిటీ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించడం, ఆన్లైన్ భద్రతపై జాగ్రత్తలు నేర్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ఈ రోజుల్లో డిజిటల్ యుగంలో సైబర్ భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానం వాడకంలో జాగ్రత్తలు పాటించకపోతే సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉన్నాయని, అలాంటి సమస్యలను ఎదుర్కోకుండా ముందుగానే అవగాహన కలిగి, సురక్షిత పద్ధతులను అనుసరించడం ద్వారా మనం మన డేటా మరియు వ్యక్తిగత గోప్యతను కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఆర్ వి ఫణిందర్ డిఎస్పి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఖమ్మం మాట్లాడుతూ ఈ డిజిటల్ యుగంలో, సైబర్ క్రైమ్ అనేది మనందరిని ప్రభావితం చేసే ఒక పెద్ద ముప్పుగా మారింది. ఫిషింగ్, హ్యాకింగ్, ఆన్లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి నేరాలు రోజూ పెరుగుతున్నాయని , వీటిని ఎదుర్కోవడానికి అవగాహన మరియు జాగ్రత్త ముఖ్యమైనవి. ప్రతి వ్యక్తి తానే తాను, మరియు ఇతరులను రక్షించుకోవడానికి, సురక్షిత పాస్వర్డ్లు వాడటం, వ్యక్తిగత సమాచారం పంచకూడదు, అసురక్షిత లింక్లపై క్లిక్ చేయకూడదు వంటి ప్రాథమిక నిబంధనలను పాటించడం చాలా అవసరమని, మొత్తానికి, డిజిటల్ ప్రపంచంలో జాగ్రత్త, అవగాహన, మరియు బాధ్యతతో వ్యవహరించడం ప్రతి యువత బాధ్యత అని, సైబర్ క్రైమ్ విభాగం నిపుణులు ఫిషింగ్, ఆన్లైన్ మోసాలు, ఐడెంటిటీ థెఫ్ట్, పాస్వర్డ్ రక్షణ, సేఫ్ బ్రౌజింగ్ పద్ధతులు, ఫిర్యాదు చేసే విధానాలపై అవగాహన కల్పించారు. నిజజీవిత సంఘటనల ద్వారా విద్యార్థినులకు సైబర్ నేరాల తీవ్రతను వివరించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఈ ఆధునిక డిజిటల్ యుగంలో, సాంకేతికత మరియు ఇంటర్నెట్ వాడకం మన జీవితాల్లో కీలక భాగంగా మారింది. ఇది మనకు అసంఖ్యాకమైన అధ్యయన, కమ్యూనికేషన్, మరియు అభివృద్ధి అవకాశాలను అందించినప్పటికీ, కొన్ని ప్రమాదాలను కూడా ఎదుర్కొంటుంది, వాటిలో ముఖ్యమైనది సైబర్ క్రైమ్, ఈ సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం, విద్యార్థినులకు సైబర్ భద్రత, ఆన్లైన్ లో సురక్షిత ఆచరణలు, మరియు సైబర్ నేరాలకు సంబంధించిన



చట్టపరమైన ఫలితాల గురించి తెలుసుకోవడం కోసం నిర్వహించబడింది. విద్యార్థినులు ఈ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించి, విలువైన అవగాహనను పొందాలని, దానిని తమ రోజువారీ డిజిటల్ వాడకంలో అమలు చేయాలని కోరుకుంటున్నానని తెలిపారు.కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ఈ సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం విద్యార్థినులకు ఆన్లైన్ లో సురక్షితంగా వ్యవహరించడం, వ్యక్తిగత డేటాను రక్షించడం, మరియు సైబర్ నేరాల చట్టపరమైన ఫలితాలను తెలుసుకోవడం వంటి ముఖ్య అంశాలపై అవగాహన కల్పిస్తుందని,విద్యార్థినులు ఈ అవగాహనాన్ని వారి రోజువారీ డిజిటల్ వాడకంలో అన్వయించి, భద్రతతో మరియు జాగ్రత్తగా ఇంటర్నెట్ వాడకం చేయాలి. ఇలా చేస్తే, వారు మాత్రమే కాదు, సమాజం కూడా సురక్షితంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ లు రంజిత్ కుమార్, విజయ్ కుమార్, కళాశాల కు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందం, మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పుస్తక పఠనంతో మేధో శక్తి

### గ్రంథాలయ బాటను సద్వినియోగం చేసుకోండి

### గ్రంథ పాలకురాలు మణి మృదుల





కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- పుస్తకాలు చదవడం మంచి అలవాటని, మనుషులను మేధావులుగా తయారు చేసేవి పుస్తకాలే అని గ్రంథ పాలకురాలు మణి మృదుల అన్నారు. గ్రంథాలయ బాటలో భాగంగా చుంచుపల్లి పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయాల పై అవగాహన కల్పించేందుకు స్థానిక స్థానిక జిల్లా గ్రంథాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోరంట్ల సవిత మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలని, గ్రంథాలయాలలో అనేక పుస్తకాలు లభిస్తాయని, ఈ గ్రంథాలయాలపై ఆధారపడి ఎంతోమంది చదువుకొని ఉన్నత స్థానాలకు చేరారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి గ్రంథాలయాలకు విడదీయరాని అనుబంధం ఉందని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో గ్రంథాలయాలు తన వంతు పాత్రను పోషించేయన్నారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక విలువైన పుస్తకాన్ని కొనుక్కొని చదువుకో అనే సిద్ధాంతం ప్రకారం విద్యార్థులంతా పుస్తక పఠ్నాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. నేటి తరం పిల్లలు సెల్ఫోన్లకు అలవాటు పడుతున్నారని, పబ్జీ గేమ్లు, రీల్స్, యూట్యూబ్ చూస్తూ సమయాన్ని అనవసరంగా వృథా చేస్తున్నారని చెప్పారు. తద్వారా అనారోగ్యాల పాలవుతున్నారని, మానసిక సమస్యలు కంటి సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని విద్యార్థులు మేధోశక్తిని పెంచుకుంటే మంచిదని విలువైన సమయాన్ని వృధా చేసుకుంటే ఆ సమయం మళ్లీ తిరిగి రాదని చెప్పారు. దానికి బదులుగా గ్రంథాలయాలకు వచ్చి ఇక్కడ ఉన్న పలు రకాల పుస్తకాలను చదువుకోవటం ద్వారా తెలివితేటలు జ్ఞానం పెంపొందుతాయని. తద్వారా విలువైన మంచి సమాజం ఏర్పాటు అవుతుంది అన్నారు. పుస్తకాలు చదవడానికి అలవాటు చేసుకుంటే అద్భు తంగా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా పాఠశాలల్లో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను ఎప్పటికప్పుడు చదువుకుంటూ మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పోటీ పరీక్ష దారులు, పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కెఓసీలో రక్షణ వార్షికోత్సవాల బహుమతులు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో రక్షణ వార్షికోత్సవాల బహుమతులు బుధవారం పంపిణీ చేసినట్లు సింగరేణి అధికారులు తెలిపారు. కోయగూడెం ఓపెన్ కాస్ట్ గని ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభ లోగని మేనేజర్ పి.శ్రీనివాస మాట్లాడుతూ, సింగరేణి స్థాయి 55వ వార్షిక రక్షణ వార్షికోత్సవాల, బహుమతుల ప్రధానం కార్యక్రమం శ్రీరాంపూర్ లో నిర్వహించినట్లు తెలిపారు. దానిలో భాగంగా ఓ.సి మైన్స్, గ్రూప్-1 లో ట్రస్ట్ ఏరియా ఓ.సి గా, మొదటి బహుమతి కోయగూడెం ఓ.సి కి వచ్చినందుకు, చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య మాట్లాడుతూ కోయగూడెం ఓపెన్ కాస్ట్ గని, ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, కె.ఓ.సి గని ఇదే ఒరవడిని కొనసాగిస్తూ, భవిష్యత్తులో కూడా గనికి కేటాయించిన ఉత్పత్తితోపాటు,రక్షణ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న, ఇతర గనులకు ఆదర్శంగా నిలుస్తు ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సింగరేణికి మరింత మంచి పేరు తీసుకురావాలని గని అధికారులను ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ యు.బ్రహ్మం, అడిషనల్ మేనేజర్ రవి కుమార్, సీనియర్ అండర్ మేనేజర్ కే.నరసింహ రావు, వెల్ఫేర్ ఆఫీసర్ అశోక్, గుర్తింపు సంఘం నుంచి కే.వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్యసంఘం నుంచి బి.నాగేశ్వర రావు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# జనార్ధన్ మరణం సిపిఐ పార్టీకి తీరంలోటు

### సంస్మరణ సభలో ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) - మున్సిపాలిటీ పరిధిలోని ఉన్నందాస్ గడ్డ శాఖ వన్ సిపిఐ కార్యదర్శి సూరిమేని జనార్ధన్ మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని కొత్తగూడెం శాసనసభ్యులు ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా పేర్కొన్నారు. బుధవారం ఉన్నందాస్ గడ్డ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, రామవరం బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపిల అధ్యక్షతన ఏర్పాటుచేసిన సంస్మరణ సభలోవారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి సిపిఐ శాఖ సెక్రెటరీగా కొనసాగుతూ అనేక ఒడిదుడుకులు ఎదురైన తను నమ్మిన సిద్ధాంతం కోసం ,తానున్న ప్రాంతంలో పార్టీ నిర్మాణం కోసం కృషి చేసిన జనార్ధన్ మరణం ఆయన కుటుంబానికి,పార్టీకి తీరని లోటన్నారు. ఆయన నమ్మిన పార్టీ సిద్ధాంతం కోసం మనమందరం కట్టుబడి ఉండి ఆయన ఆశయాలను సాధించడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళులు అని అన్నారు. అనంతరం ఆయన స్నేహితులు సూరిమేని కుటుంబానికి రూ 30 వేలు ఆర్థిక సహాయాన్ని పోస్ట్ ఆఫీస్లో ఫిక్స్ చేసిన పుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య ఎస్కే ఫయుం జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటే శ్వర్లు, మునిగడప పద్మ, రామవరం బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపి, ప్రజా సంఘాల నిర్మాణ కార్యదర్శి తూముల శ్రీనివాస్, రామవరం బ్రాంచ్ పార్టీ నిర్మాణ బాధ్యులు మండల రాజు రామవరం బ్రాంచ్ సహాయ కార్యదర్శి గుత్తుల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్స్ యూసుఫ్, బోయిన విజయ్, సత్యనారాయణ చారి, సీనియర్ నాయకులు సావటి స్వామి, ఖయ్యూం ,ఎస్కే జలీల్, మర్రి కృష్ణ ,తోగరు నరేందర్, కమల్ , జి శంకర్, గంటాడి కోటేశ్వరరావు,బాలాజీ, మహిళా సంఘం నాయకురాలు రత్నకుమారి, మైబూబి, షహీన్ ,విజయలక్ష్మి, క్రైసర్ ,షమీం, కుటుంబ సభ్యులు సూరి మేని రామారావు, సూరి మేని భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# సులబ్ కార్మికులు ప్రజాభవన్కు తరలి రావాలి - టియుసిఐ



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) - సింగరేణిలో సులబ్ కాంప్లెక్స్ కార్మికుల దుర్గంధపువాసనలో జీవిస్తున్నారని వారిని కూడా కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలు అమలు చేయాలని టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి అన్నారు. సులబ్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం స్థానిక ఎల్లన్న భవనంలో కుసుమ మధు అధ్యక్షతన జరిగింది. చలో ప్రజాభవన్ కు ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ అనుబంధ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 12న చలో ప్రజాభవన్ కి సులబ్ కార్మికులు తరలిరావాలన్నారు. సింగరేణిలో 226 సులబ్ కాంప్లెక్స్ లు ఉన్నాయన్నారు. ఈ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అత్యంత దుర్గంధపూ వాసనలో సులభ కాంప్లెక్స్ లో పనిచేస్తున్న కార్మికులకు వైద్య సదుపాయంతో పాటు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, కార్మిక సంఘాలు అనేక ఆందోళనలు చేస్తున్న సింగరేణి అధికారులు నిర్లక్ష్యముగా వ్యవహరిస్తున్నారని వారన్నారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలు సులభ కార్మికులకు కల్పించాలని సింగరేణి అధికారులను కోరారు. ఈ సమావేశంలో, టియుసిఐ ఇల్లందు ఏరియా సహాయ కార్యదర్శి వేముల గురునాథం, సులభ కార్మికులు చంద్రు, దుర్గారావు, ఇస్తారి, నరసమ్మ, శోభ, శారద, లక్ష్మణ్, విజయ్ పాల్గొన్నారు.

# ముడి పత్తిపై 11 శాతం సుంకాన్ని రద్దు చేయాలి

### కిసాన్ మోర్చా డిమాండ్.



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) - కేంద్ర ప్రభుత్వం ముడిపత్తి దిగుమతులపై 11% సుంకాన్ని ఎత్తివేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీల అనుబంధ రైతు సంఘాల ఆధ్వర్యంలో పాల్వంచ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, తులసిరామ్, కె కిషోర్ లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా బడా గుత్తపెట్టుబడిదారులకు, విదేశీ పాలకవర్గాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని, పత్తి దిగుమతులపై 11% సుంకాన్ని ఎత్తివేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన దేశంలోని పత్తి రేటు పడిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ఈ 11 సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భారతదేశంలో సగటున రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, గత ప్రభుత్వాల కంటే దుర్మార్గంగా ఈ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నదని, వ్యవసాయ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ రైతాంగానికి సరిపడా యూరియా బస్తాలను దిగుమతి చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు.స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం పత్తికి సీ2 ప్లస్ 50 శాతం కలిపి క్వింటాకు రూ 10,075ల మద్దతు ధర ఇవ్వాలని, ఆత్మహత్య చేసుకున్న రైతులకు రూ 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, దిగుమతి సుంకాల పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని,రైతులందరికీ సరిపడా యూరియా బస్తాలను వెంటనే దిగుమతి చేసి రైతులకు అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీల అనుబంధ రైతు,కార్మిక సంఘాల నాయకులు శనిగరపు శ్రీనివాసరావు, నిమ్మల రాంబాబు, సత్యవాణి, రాయబారపు వెంకటేశ్వర్లు, జి రమేష్, మంకెన వెంకటేశ్వర్లు, కొంగర అప్పారావు, బాణోత్ రంజిత్, డి చెన్నయ్య, ఎస్కే కరీం, టి విజయరావ్, నిరంజన్, రెహమాన్, వి రమేష్, మౌలాలి, కే పద్మ, వి రాములు, బి వెంకన్న, కే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష నాయకులను అప్రాజస్వామికంగా అరెస్టు చేస్తారా..?

### సీఎంకు మండలంలో ఉన్న సమస్యలు కూడా తెలపవద్దంటే ఎలా...

### చంద్రుగొండకు వచ్చిన సీఎం ప్రజలకు నిరాశే మిగిల్చారు




**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్) –** చంద్రుగొండకు ముఖ్యమంత్రి వస్తున్నారని మండలంలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులను, ఎస్టీ కుల సంఘాలను అప్రజాస్వామికంగా అరెస్టు చేస్తారా అంటూ అఖిలపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం చంద్రుగొండలో సీఎం పర్యటన నేపథ్యంలో బిఆర్ఎస్, బిజెపి, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, అలాగే లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులను తెల్లవారుజామున పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం వారిని ఓ ప్రత్యేక వాహనంలో కొత్తగూడెంలోని లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అరెస్టులను అఖిలపక్ష నాయకులు తీవ్రంగా ఖండించారు. మండలానికి ముఖ్యమంత్రి వస్తున్నారని మండలంలో ఉన్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకోని వెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేద్దామనుకున్న మమ్మల్ని అప్రజాస్వామీకంగా అరెస్టు చేయటం సిగ్గుచేటు అన్నారు. స్థానికంగా ఉన్న లీడర్లు కూడా మండలంలో ఉన్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లకపోవడం దురదృష్టకరమన్నారు. చంద్రుగొండ మండలంలో సీఎం పర్యటన వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని కనీసం మండలానికి ఒక్క హామీ కూడా ఏమీ ఇవ్వలేదని దుయ్యబట్టారు. అలాగే లంబాడి హక్కులు పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ.. తెల్లం వెంకట్రావు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లంబాడీలను కించపరిచే విధంగా మాట్లాడటం వల్లే అతనిని చంద్రుగొండ రాకుండా అడ్డుకుంటామని చెప్పడం జరిగిందని. దీనిని దృష్టిలో పెట్టుకొని బంజారాలను అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి పెద్దిని వేణు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వరికూటి వెంకట్రావు, బిఆర్ఎస్ జిల్లా నేత గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, బిజెపి జిల్లా నాయకులు భోగి కృష్ణయ్య, బిజెపి మండల నాయకులు లంబాడి హక్కుల పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కో కన్వీనర్ గుగులోత్ మోహన్ నాయక్, బిజెపి నాయకులు గుగులోతు శ్రీనివాస్ నాయక్, మండల బిఆర్ఎస్ నాయకులు భూపతి రమేష్, జీవీఎస్ రాష్ట్ర కార్యదర్శి మూడు బాలాజీ నాయక్, బిఆర్ఎస్ నాయకులు బానోత్ రాజ్ కుమార్, తూరపాక నరసింహారావు, కొర్స వీరభద్రం, అరెస్టు అయినా వారిలో ఉన్నారు.

# రైతు సమస్యలపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





### టన్ను పామాయిల్ గెలలకు రూ 25వేలు మద్దతు ధర కల్పించాలి

**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా నిత్యం రైతు సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తూ ప్రజల మధ్యన ఉంటూ ప్రజా నాయకుడిగా, రైతు బాంధవుడిగా పేరుగాంచిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, మార్కెటింగ్, శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ పర్యటనలో భాగంగా రైతు సమస్యలపై కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను బుధవారం కలిసి రైతు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పామాయిల్ సాగు అభివృద్ధి చెందుతున్న దిశలో పామాయిల్ టన్నుకు రూ 25వేలు మద్దతు ధర కల్పించాలని ఆయిల్ ఫామ్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని కేంద్ర మంత్రిని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని ములుగు, నారాయణపేట, కొమరం భీమ్, ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను ప్రధానమంత్రి ధన్–ధాన్య కృషి యోజన పథకంలో చేర్చాలని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే వ్యవసాయ యంత్రాలపై మైక్రో ఇరిగేషన్ పరికరాలపై ఉన్న 12 శాతం జీఎస్టీ ని మినహాయించి రైతులను ఆదుకోవాలని కోరారు అంతేకాకుండా ఫాస్ఫరస్ పి, పొటాషియం కె సల్ఫర్ ఎస్ వంటి పోషకాలపై సబ్సిడీ పెంచి యూరియాతో సమానంగా ధరలో సమతుల్యతను తీసుకురావాలని మంత్రి తుమ్మల కేంద్రమంత్రి చౌహాన్ కోరారు. ఈ దిశలోనే ఆయిల్ ఫామ్ పంట సాగు చేస్తున్న రైతులను కేంద్ర ప్రభుత్వం నుండి అందే సబ్సిడీలను రైతులకు సకాలంలో అందేలా కృషి చేయాలన్నారు రైతును రాజు చేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు రైతు సంక్షేమ కార్యక్రమాలకు కేంద్రం బాసటగా నిలవాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంత్రి తుమ్మల వినతులను త్వరలోనే పరిష్కరిస్తారనని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# కారుణ్య వారసులకు డిగ్రీ విద్యార్హత ఉంటే గ్రేడ్-3 క్లర్క్ పోస్టులకు అర్హత

### గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన నిర్మాణాత్మక సమావేశం మేరకు నిర్ణయం

### సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ

### త్వరలోనే ద్వైపాక్షిక, త్రైపాక్షిక ఒప్పందాల అనంతరం ఉత్తర్వుల విడుదల



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) –** గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్–3 పోస్టులను ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన 51 వ నిర్మాణాత్మక సమావేశంలో జరిగిన చర్చల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో త్వరలోనే సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో యాజమాన్యం ద్వైపాక్షిక ఒప్పందం, అనంతరం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందం చేసుకోనుంది. అనంతరం దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడనున్నాయి. గతంలో ఈ విద్యార్హత కలిగిన వారు జనరల్ అసిస్టెంట్గా మాత్రమే పనిచేసే అవకాశం దక్కేది. అయితే 2009 లో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా(మైనింగ్,మెకానికల్,ఎలక్ట్రికల్), ఐటీఐ(ఎలక్ట్రికల్,ఫిట్టర్, వెల్డర్) కోర్సులు పూర్తి చేసిన వారికి విద్యార్హతల కు తగిన ఉద్యోగాలు కల్పించడానికి అంగీకరించారు. తాజాగా డిగ్రీ అర్హతను కూడా చేర్చి గ్రేడ్ –3 క్లర్కు ఉద్యోగాలను కల్పించడానికి నిర్ణయించడం జరిగింది. అయితే ఒకవేళ మరణించిన ఉద్యోగి కుటుంబంలో అర్హులైన టెక్నికల్ డిగ్రీ ఉన్న వారసులు లేనిపక్షంలోనే డిగ్రీ అర్హత ఉన్న వారిని గ్రేడ్ 3 క్లర్కు పోస్టు అభ్యర్థిత్వానికి పరిశీలించడం జరుగుతుంది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు తరలిన పార్టీ శ్రేణులు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** చంద్రుగొండ మండలంలోని బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమానికి విచేయనున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో సభకు తరలి వెళ్లారు.

# జూపల్లి వెంటే ప్రజానీకం

### సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు తండోపతండాలుగా కదిలిన పల్లెలు






**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వరావుపేట మున్సిపాలిటీ, మండల వ్యాప్తంగా తండోపతండాలుగా పల్లెలు మొత్తం ఒక్క సారిగా సీఎం రేవంత్ రెడ్డి మీటింగుకు కదిలాయి. అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో జరిగినటువంటి గృహప్రవేశం కార్యక్రమానికి అశేష జనవాహిని అశ్వరావుపేట నుండి కదిలారు. జిల్లా సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో సభా ప్రాంగణానికి అశ్వరావుపేట మండలం నుంచి ప్రజలు చేరుకున్నారు.

# బీజేపీ నేత పొనిశెట్టి వెంకటేశ్వర్లు ముందస్తు అరెస్ట్




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో, బీజేపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లును పాల్వంచ పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యగా అదుపులోకి తీసుకున్నారు.అనంతరం పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షం బీ.ఆర్.ఎస్ అయిన ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఈ జిల్లాలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులెవరినీ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయలేదు. దీని ద్వారా కాంగ్రెస్, బీ.ఆర్.ఎస్ పార్టీలు ఒకటే అన్నది స్పష్టమవుతోంది. ప్రజల పక్షాన నిజంగా పోరాడేది కేవలం బీజేపీ పార్టీ మాత్రమే. అందుకే ఈ ప్రభుత్వం భయపడి, ఏ ప్రభుత్వ కార్యక్రమం ఉన్నా ముందుగా బీజేపీ నాయకులనే అరెస్ట్ చేస్తోందని విమర్శించారు. అలాగే ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్, బీ.ఆర్.ఎస్ ఒకటే. ఉమ్మడి జిల్లాకు కాంగ్రెస్ మూడు మంత్రిత్వ పదవులు ఇచ్చినప్పటికీ, అభివృద్ధి మాత్రం పూర్తిగా విఫలమైందన్నారు. అనేక సమస్యలు పరిష్కారం కాలేదని, ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్, బీ.ఆర్.ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు.

# రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలి

## సహకార పరపతి సంఘం కార్యాలయం ముందు సిపిఎం ఆందోళన

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల సహకార పరపతి సంఘం (సొసైటీ) కార్యాలయం ఎదుట బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. రైతులకు సరిపడా యూరియా బస్తాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ డిమాండ్ చేసారు. ఆయన మాట్లాడుతూ ఒక్కో రైతుకి టోకెన్ ల ద్వారా రెండు బస్తాల యూరియా ఇచ్చేవారని, బుధవారం రైతుకి ఒక యూరియా సంచి ఇస్తామని కార్యాలయ సిబ్బంది వెల్లడించడం సరైంది కాదన్నారు.రైతులకు అవసరమైన సరిపడా యూరియా బస్తాలని తక్షణమే అందింవ్వాలని,వారం రోజుల మినహాయింపు లేకుండా రైతులు యూరియా కొరకు కార్యాలయానికి వచ్చినా యూరియా బస్తాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. డిమాండ్ కు తగ్గ యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తమ విఫలాన్ని కప్పిపుచ్చుకునేందుకే రాష్ట్ర ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తుందని యాసా నరేష్ ఆరోపించారు. అవసరమైన యూరియా సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ని తప్పించుకునే యూరియా కు ప్రత్యామ్నాయంగా లిక్విడ్ యురియా తీసుకొచ్చి రైతుకి యూరియాని దూరం చేయాలనే ఆలోచన చేస్తుందన్నారు. బిజెపి నాయకులు,కేంద్ర మంత్రులు ఈ నేపాన్ని రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టె ప్రయత్నం చేస్తుందని,రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రైతులకు అవసరమైన యూరియా సరఫరా చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యకర్తలు చావా కృష్ణయ్య, సామ్య, లక్ష్మి రైతులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడమేనా ప్రజాపాలన అంటే

## ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )–** జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండాలపాడులో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉండగా విద్యారంగ సమస్యలను పరిష్కరించమని కోరిన ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వాన్ని అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద నాగక్రిష్ణ, బయ్య అభిమన్యు అన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి మాదాసు అఖిల్, జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ ను అరెస్టు చేశారని విద్యార్థి నాయకుల మీద నిఘా పెట్టి వారిని నిర్బంధించడమేనా మీ ప్రభుత్వం చెప్పిన ప్రజాపాలన అంటే అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జిల్లాలో విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని ఆ యొక్క సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్ళే స్వేచ్ఛ కూడా ఈ ప్రభుత్వంలో విద్యార్థులకు లేదా అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అరెస్టులు చేసి ఎస్ఎఫ్ఐ నాయకులను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని , కేసులకు , అరెస్టులకు ఎస్ఎఫ్ఐ నాయకత్వం భయపడే ప్రసక్తే లేదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం ఇలాగే విద్యార్థి నాయకుల మీద అప్రజాస్వామిక ధోరణి ప్రదర్శితే పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# బిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, ఉద్యమనేత సిలివేరిల

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** పట్టణంలోని ఒకటోవార్డుకు చెందిన శ్రీపాద బాబుచారికి ఇటీవల ఖమ్మంలో సర్జరీ జరగడంతో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, ఉద్యమనేత సిలివేరి సత్యనారాయణలు బుధవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమ్మలీ ధనలక్ష్మి, పట్టణ నాయకులు దుంపటి కృష్ణ , బజారు సత్యనారాయణ, మండల సీనియర్ నాయకులు పుధురి లక్ష్మీనారాయణ, మదర్బి, సోషల్ మీడియా యువజన నాయకులు చిన్నారి, హరికృష్ణ, కొంటూ రవికాంత్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# కనీస వేతనాల సలహా మండలి సిఫారసులను తక్షణమే అమలు చేయాలి

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికుల నిరసన

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు గత నాలుగు నెలల క్రితం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలిలో నిర్ణయించి అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన సిఫారసులను ఆమోదించి తక్షణమే అమలకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ – ఎఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణ పర్ లు డిమాండ్ చేశారు. బుధవారం కొత్తగూడెం కార్పొరేట్ లోని సివిల్ డిపార్ట్మెంట్,వాటర్ సప్లై,మెయిన్ హాస్పిటల్, బర్మా క్యాంప్ తదితరు పని ప్రదేశాలలో కాంట్రాక్ట్ కార్మికులు తక్షణమే వేతనాలను పెంచాలని, లాభాల వాటా నిర్ణయించాలని తదితర సమస్యలపై నినాదాలు చేసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కనీస వేతనాలను నిర్ణయించిన వాటిని ఆమోదించి అమలు చేయడంలో తీవ్ర జాప్యాం జరుగుతుందని, దీని మూలంగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.ఈ ఆర్థిక సంవత్సరం సింగరేణికి వచ్చిన లాభాల నుండి కాంట్రాక్టు కార్మికులకు చెల్లించబోయే వాటాను నిర్ణయించి అమలు చేయాలని కోరారు. ఆగస్టు నెల నుండి డిసెంబర్ లోగా ఈ ఎస్ఐ అమలు చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పిన యాజమాన్యం తక్షణమే ఈఎస్ఐ అమలుకు కృషి చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులందరికీ తప్పనిసరిగా ఏడవ తేదీలోపు వేతనాలు చెల్లించేందుకు సింగరేణి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కే నరసింహ, వినోద, అనసూర్య, శాంత, లక్ష్మి, విజయలక్ష్మి, వీరయ్య, రమేష్, సునీల్,విజయ్, వెంకన్న, వినోద్,నాగమణి, వెంకటస్వామి, యేసు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

## ఆరు గ్యారెంటీలతోపాటు ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యం అంటే ఇదేనా ?

## సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రుగొండ బెండలపాడు పర్యటన ఉన్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా సిపిఎం నాయకులను తెల్లవారుజామున నుండి ఇళ్లకు వెళ్లి అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో ఖండించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ ఏ నబీ భూక్య రమేష్ పిట్టల అర్జున్ నాయకులు జంగిలి వెంకటరత్నం పెద్దిని వేణు సత్య సుల్తానా, ఇతర కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారని తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను సిపిఎం స్వాగతించిందని అలాగే జిల్లాలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ పర్యటన ఉపయోగపడాలని కూడా సిపిఎం భావించిందని తెలియజేశారు. ముఖ్యమంత్రి ని కలిసి ముఖ్యమైన ప్రజా సమస్యలు వివరించడానికి అధికారులు అనుమతి కూడా అడిగిన నిరాకరించారని ఇది ఎక్కడ ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు. నిత్యం ప్రజాస్వామ్యం గురించి కమ్యూనిస్టుల పోరాటాల గురించి గొప్పగా మాట్లాడే ముఖ్యమంత్రి తన పర్యటన సందర్భంగా సిపిఎం నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమని, ఇదేమి ప్రజాస్వామ్యం అని ఆయన ప్రశ్నించారు. జిల్లాకు ముఖ్యమంత్రి వస్తున్నప్పుడు ప్రజల సమస్యలు తెలియజేసే హక్కు ప్రతిపక్షాలకు ప్రత్యేకించి పోరాటాలు చేసే వామపక్ష పార్టీలకు ఉంటుందని ఆ హక్కుని కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాసిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో లాగానే ఈ ప్రభుత్వం కూడా ముఖ్యమంత్రులు మంత్రుల పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టులు చేసి నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే అవకాశం ఇతర రాజకీయ పార్టీలకు కల్పించాలని అదే నిజమైన ప్రజాస్వామ్యమని అన్నారు. కానీ నిత్యం ప్రజాస్వామ్యం జపం చేస్తున్న ముఖ్యమంత్రి దీనికి విరుద్ధంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. సిపిఎం నాయకులతోపాటు ఎస్ఎఫ్ఐ సిఐటియు రైతు సంఘం ఇతర ప్రజాసంఘాల నాయకుల అరెస్టులను ఖండించారు. అరెస్టు చేసిన సిపిఎం నాయకులు, ప్రజా సంఘాల నాయకులను బే షరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రజా సంస్థలపై గొంతెత్తుతున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేయటానికి ఖండించండి




## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపుడి రాము

**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్) –** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రుగొండ వస్తున్న సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు పండురి వీరబాబు,సిపిఎం నాయకులు పిట్టల అర్జున్, సిఐటియు నాయకులు కొప్పుల శ్రీనివాస్, గొర్రెపాటి బసవయ్య, ప్రజా సంఘాల నాయకులను అక్రమంగా ముందస్తుగా అరెస్టు చేయటాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము ఖండించారుప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై మాట్లాడుతున్న నాయకులను కార్యకర్తలను అరెస్టు చేయటం హేమమైన చర్య అని అన్నారు.దమ్మపేట పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో అయిన మాట్లాడరు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఈ హామీలు అమలు చేయకపోవడమే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల ముందుకు రావాలంటే భయపడుతుందని అందులో భాగమే ఈ ముందస్తు అరెస్టులని అన్నారు. ప్రభుత్వం ఎప్పటికైనా సిద్ధ శుద్ధితో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారుఈ అక్రమ అరెస్టును ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని, అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారుఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు, నాయకులు కేసరి వెంకటేష్, గంగాధర నాగమణి, జుంజునూరి ముక్తేశ్వరి, జుంజునూరి నాగరాజు .

